Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
16-2-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 94

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేయాలి

అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు.. సమీక్షలో మంత్రి ఉత్తమ్ హెచ్చరిక

రాజస్తాన్‌లో జరిగే సదస్సు కోసం సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

2లో

## పది పరీక్షల నిర్వహనకు పటిష్ట భద్రత

పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు

40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్



## ఉద్యోగ యంత్రాంగంలో ఊచకోతలే!



వాషింగ్టన్, ఫిబ్రవరి 15 : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉద్యోగ యంత్రాంగంలో పూర్తి స్థాయి ప్రక్షాళన మొదలుపెట్టారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న 9,500 మంది సిబ్బందిని ఒకేసారి తొలగించారు.

2లో

# రాజధానిలో ఘోరం..



రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట..15 మంది దుర్మరణం

శనివారం రాత్రి ప్రయాణికులతో కిక్కిరిసిన న్యూఢిల్లీ రైల్వే స్టేషన్.

న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట..15 మంది దుర్మరణం

మహాకుంభ్‌మేళా భక్తులతో కిక్కిరిసిన రైల్వేస్టేషన్

దేశ రాజధానిలో ఘోరం జరిగింది. మహాకుంభమేళాకు వెళ్లేందుకు వచ్చిన భక్తులతో కిక్కిరిసిన న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 15 మంది ప్రాణాలు కోల్పోయారు. 10 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని హుటాహుటిన సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని వార్తలొచ్చాయి. శనివారం రాత్రి 9.55 గంటలకు 13, 14వ నంబర్ ప్లాట్‌ఫామ్‌ల వద్ద ఈ తొక్కిసలాట జరిగింది.

న్యూఢిల్లీ:ఘటనాస్థలిలో భక్తుల బ్యాగులు, దుస్తులు, చెప్పులు చెల్లాచెదురుగా పడ్డాయి. భయంతో జనం తమ చిన్నారులను భుజాలపైకి ఎత్తుకుని, బ్యాగులు పట్టుకుని పరుగెడుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

- మిగతా 2వ పేజీలో



# దేశానికి రోడ్‌మ్యాప్ కానున్న కులగణన

ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో ముచ్చటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

మార్చి తొలివారంలో రిజర్వేషన్లపై తీర్మానం చేసి కేంద్రానికి పంపుతాం

పార్లమెంట్‌లో ఆమోదింపజేసే బాధ్యతను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తీసుకోవాలి

రాహుల్‌గాంధీ నా బాస్.. ఆయన మాట తప్ప వేరెవరినీ లెక్క చేయనని వ్యాఖ్య

ప్రధాని కులంపై ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదని వివరణ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంటసేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి .. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు.కులగణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం అని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు

- మిగతా 2వ పేజీలో




# కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

బనకచర్లపై అడుగులు పడుతున్న అడ్డుకోరా

గోదావరి జలాలు వృధాగా పోతున్నా పట్టించుకోరా

ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు

**ఖమ్మం,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని... మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం మీడియాతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గోదావరి జలాలు కళ్ళముందే పోతున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ 190 టీఎంసీ కోసం చంద్రబాబు కొట్లాడుతున్నారని..బంకచర్లకు కేంద్రం అనుమతి ఇస్తే మన పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డికి కనీసం ఈ ఏడాది కాలంలో తట్టెడు మట్టి పోయలేదన్నారు.

మిగతా 2లో

# అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు



సేంద్రియ వ్యవసాయానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం

రసాయన ఎరువుల వాడకంతో క్యాన్సర్ ముప్పు

చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి ఏర్పాట్లు

నెల్లూరు పర్యటనలో సిఎం చంద్రబాబు

**నెల్లూరు,(క్రైమ్ మిర్రర్):** అప్పులు చేస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి వచ్చిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. నెల్లూరు జిల్లా కందుకూరులో మాట్లాడిన ఆయన.. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది.. అప్పులు చేస్తేనే కానీ సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు..

# దేశానికి రోడ్‌మ్యాప్
# కానున్న కులగణన

చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తాం అని వివరించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం అన్నారు. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తాను తిట్టలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి. మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. మంత్రి పదవులు ఆశిస్తోన్న ఆశావహులు సైతం అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో చేసిన కుల గణన గురించి రాహుల్ గాంధీకి వివరించానని మాత్రమే తెలిపారు. కేవలం కుల గణన, ఎస్సీ వర్గీకరణపై మాత్రమే రాహుల్ గాంధీతో చర్చించానని.. కేబినెట్ విస్తరణ, పీసీసీ కార్యకర్గ కూర్పుపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టత ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ క్యార్గవర్గంపై చర్చించేందుకే ఈ భేటీ అన్న ఊహాగానాలు రేవంత్ రెడ్డి కొట్టి పారేశారు. కేబినెట్ విస్తరణ అంశం హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల అంశంపైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. కోర్టులు చేసే పనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని.. ఉప ఎన్నికలు వస్తాయో రావో కేటీఆరే చెప్పేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ ఫామ్ మీద గెలిచారు..? ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు..? తలసాని శ్రీనివాస్ 2014లో గెలిచింది ఏ బీ ఫామ్ మీద, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో కమిషన్లు ఇచ్చే నివేదికలు చట్టబద్ధం చేస్తామని చెప్పారు. వీటిలో ఎక్కడా రాజకీయ జోక్యం ఉండదన్నారు. రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపుతామని పేర్కొన్నారు.



## రాజధానిలో ఘోరం..

(మొదటి పేజీ తరువాయి)

తొక్కిసలాటకు కారణాలపై ఇంకా అధికారికంగా ఎలాంటి ప్రకటన వెల్లడి కాలేదు. అయితే ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లాల్సిన రెండు రైళ్లు ఆలస్యంగా రావడంతో అప్పటికే వేచిఉన్న భక్తులు త్వరగా ఎక్కేందుకు ప్రయత్నించడం, కిక్కిరిసిన జనం కారణంగా తొక్కిసలాట జరిగినట్టు వార్తలొచ్చాయి. ఊపిరాడక స్పృహ తప్పిన కొందరిని సమీప ఆస్పత్రులకు తరలించారు. దాదాపు 12 మందిని లోక్‌నాయక్ జైప్రకాశ్ నారాయణ్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చినట్టు ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ చీఫ్ అతుల్ గార్గ్ చెప్పారు. ఘటనపై రైల్వే డీసీపీ కేపీఎస్ మల్హోత్రా ట్లాడారు. “14వ నంబర్ ప్లాట్‌ఫామ్ ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆగి ఉన్నప్పుడు పెద్ద సంఖ్యలో ప్రయాణికులు అక్కడ వేచి ఉన్నారు. అదే సమయానికి రావాల్సిన స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు ఆలస్యంగా నడుస్తున్నాయి. వాటిని ఎక్కాల్సిన ప్రయాణికులు 12, 13, 14వ నంబర్ ప్లాట్‌ఫామ్‌లపై వేచి ఉన్నారు. దీంతో ప్లాట్‌ఫామ్‌లపై జనం ఊహించనంతగా పెరిగిపోయి చివరకు 14వ నంబర్ ప్లాట్‌ఫామ్, 16వ నంబర్ ప్లాట్‌ఫామ్ ఎస్కలేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. కమర్షియల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్పెక్టర్(సీఎంఐ) తెలిపిన వివరాల ప్రకారం రైల్వేస్ ప్రతి గంటకు 1,500 టికెట్లు విక్రయించింది. ఊహించనంతగా ప్రయాణికులు వచ్చారు.అందుకే పరిస్థితి అదుపు తప్పింది” అని డీసీపీ మల్హోత్రా చెప్పారు. ఘటనపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. పరిస్థితి ఇప్పుడు అదుపులోనే ఉంది.

## ఉద్యోగ యంత్రాంగంలో ఊచకోతలే!

(మొదటి పేజీ తరువాయి)

వీరిలో ప్రభుత్వ భూములు, వయోవృద్ధుల సేవలు, ఆరోగ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న కీలక విభాగాల సిబ్బంది కూడా ఉన్నారు. ఇంకా.. అంతర్గత వ్యవహారాల విభాగం, ఇంధన విభాగం, వ్యవసాయ విభాగం, ఆరోగ్య, మానవ సేవల విభాగాల్లోనూ సిబ్బందికి కోత విధించారు. ఫెడరల్ ఉద్యోగస్వామ్యాన్ని స్థిరీకరిస్తామని ఎన్నికల ప్రచారంలో ట్రంప్ పదేపదే చెప్పేవారు. ఇందులోభాగంగానే ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలో ‘డోజ్’ చేసిన సిఫారసుల ఆధారంగా ట్రంప్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఏకంగా వేలమందిని ఒకేసారి తొలగించింది. ఉద్వాసనకు గురైనవారిలో ఏడాదికాలంగా ప్రొబేషన్‌లో ఉంటూ ఇంకా పర్మినెంట్ కానివారే ఎక్కువమంది ఉన్నారు. ఇక.. కన్స్యూమర్ ఫైనాన్షియల్ ప్రొటెక్షన్ బ్యూరో వంటి స్వతంత్ర సంస్థలు సిబ్బంది కొరతతో దాదాపు మూతబడే పరిస్థితి వచ్చింది. బ్యూరోలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బందికి సైతం ఉద్యోగాలు ఊడాయి. ఉద్యోగులను పెద్దఎత్తున కోల్పోయిన ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసు విభాగంలో వచ్చేవారం మరిన్ని కోతలు ఉంటాయని రాయిటర్స్ సంస్థ కథనం ప్రచురించింది. కాగా, స్వచ్ఛంద పదవీవిరమణకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన ఆఫర్‌ను ఇప్పటివరకు 75వేలమంది అంగీకరించారని వైట్‌హౌస్ వర్గాలు తెలిపాయి.

## గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులనుఆదేశించారు. పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నీటిపారుదల శాఖపై శనివారం ఆయన జలసౌధలో సమీక్షించారు. రాజస్తాన్‌లో ఈ నెల 18, 19 తేదీల్లో జరగనున్న అఖిల భారత నీటిపారుదల శాఖ మంత్రుల సదస్సుకు రాష్ట్ర సాగునీటి రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు, డిజిటల్ మానిటరింగ్ వంటి అంశాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలన్నారు.కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సు కేంద్ర ప్రభుత్వ విధానకర్తలు, నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురానుందన్నారు. నీటి నిర్వహణ, నిల్వల పెంపుదల, సాగునీటి సామర్థ్యం పెంపు వంటి అంశాలు ఈ సదస్సులో చర్చకు వస్తాయన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో అవలంబిస్తున్న సూక్ష్మ సేద్యం, జలాశయాల్లో పూడికతీత, తక్కువ వ్యయంతో అధిక ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు అమలు చేస్తున్న ప్రణాళిక, నదుల పరిరక్షణ వంటి విధానాలను జాతీయ వేదికపైకి తెలియజేయాల్సిన అవసరముందని చెప్పారు. సదస్సులో రాష్ట్రం తరఫున ఏర్పాటు చేయనున్న ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించడానికి గణాంకాలు, కేస్ స్టడీస్‌తో దృశ్యరూపాలను సిద్ధం చేయాలన్నారు. ఈ జాతీయ సదస్సులో తెలంగాణ నీటి పారుదల వ్యూహాన్ని దేశవ్యాప్తంగా ప్రదర్శించేందుకు గొప్ప వేదిక కానున్నట్లు ఉత్తమ్ చెప్పారు.

## పది పరీక్షల నిర్వహానకు పటిష్ట భద్రత

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షల్లో పారదర్శకత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకిపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు. ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలపై పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వాటిని బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కఠినమైన నిఘా ఉంటుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన 8 వేలకి పైగా కెమెరాలను పర్యవేక్షించడానికి 40 మంది సిబ్బందితో ఓ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## కెసిఆర్‌పై కక్షతో రైతులకు వేధింపులు

రాజకీయాల కోసం, అధికారం కోసం కొట్లాడుకుందాం కానీ రైతుల భవిష్యత్తు ఫణంగా పెట్టవద్దని హితవుపలికారు. రాష్ట్ర విభజన సభయంలో ఏడు మండలాలతో పాటు సీలేరు ప్రాజక్ట్ కోల్పోయామన్నారు. ఏపీలో టీడీపీ , బీజేపీ అలయన్స్ నడుస్తోందన్నారు. కొత్త ప్రాజెక్టుల కోసం అనుమతులు తెచ్చుకుంటున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందని విమర్శించారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలన్నారు. మూడు బిల్లులు పెట్టకపోతే కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనట్టే అని అన్నారు. ‘మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారని కవిత వెల్లడించారు.ఉదయం ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారన్నారు. కొందరిని అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్లా అని ప్రశ్నించారు. రైతుబంధు రాలేదు, భీమా రాలేదు, ఫించన్ రాలేదు, ఉద్యోగాలు రాలేదు, అన్నీ దొంగ మాటలే అంటూ విరుచుకుపడ్డారు. 14 నెలల పాలనలో దొంగ హామీలే తప్ప చేసింది లేదన్నారు. ఖచ్చితంగా ప్రశ్నిస్తామని.. పాలించడం చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కేసులకు భయపడొద్దని.. ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ వైఫల్యాలను

ప్రశ్నించకుండా తమను ఆపలేరని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ



ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని, రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు. 14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని తేల్చిచెప్పారు.

## అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు

ఒకప్పుడు వ్యవసాయానికి పంజాబ్ ఎంతో ప్రసిద్ధి చెందింది.. పురుగుమందులు విచ్చలవిడిగా వాడడం వల్ల అక్కడ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందారు. చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు.. రాబోయే రోజుల్లో క్యాన్సర్ విస్తృతం కానుంది.. ఇప్పటి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలని హెచ్చరించారు. ఎరువులు వేయకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేసే విధానాలను ప్రోత్సహిస్తున్నాను.. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది.. ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహిస్తామని అన్నారు.. చెత్త నుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను చేపడుతున్నాం.. పేపర్లు . బాటిళ్లను రీసైక్లింగ్ చేసే విధానాలను తీసుకువస్తున్నాం.. కందుకూర్‌లో 25 టన్నుల టన్నుల చెత్తను రీ సైక్లింగ్ చేసే పక్రియను ప్రారంభించడం అభినందనీయం అన్నారు.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను సర్పంచులు తీసుకోవాలి.. కంపోస్ట్ తయారు చేసేందుకు షెడ్లు కూడా నిర్మించాం.. గ్రామాల్లో చెత్త పేరు కోకుండా సర్పంచులు చూసుకోవాలి.. ఏ సర్పంచ్ బాగా చేస్తే వారిని ప్రోత్సహిస్తాం అని బాబు అన్నారు. మున్సిపాలిటీలలో మునిసిపల్ చైర్మన్ లపై ఆ బాధ్యత ఉంటుంది.. అందరికీ ర్యాంకులు ఇస్తాం.. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేసే వరకూ కార్యక్రమాలను కొనసాగిస్తాం.. 30 ఏళ్ల ముందు నేను డ్రిప్ ఇరిగేషన్ పెడితే అందరూ ఎగతాళి చేశారు.. ఇప్పుడు అది సర్వసాధారణమైంది.. గతంలో ఐ.టీ. గురించి మాట్లాడా.. ఇప్పుడు ఏ.ఐ. గురించి మాట్లాడుతున్నా.. గతంలో ఉద్యోగాలు చేయమని చెప్పా.. ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుతున్నాను అన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి.. గతంలో అందరూ రాగిసంగటి తినేవారు.. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం తీసుకువచ్చారు.. ఇప్పుడు తృణ ధాన్యాలపై ప్రజల ఆసక్తిని చెబుతున్నారు.. రైతులలో కూడా మార్పు రావాలి.. ప్రజల అవసరాలకు అనువైన పంటలను పండించాలని సూచించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటి వద్ద విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు.. పేదరికం లేని సమాజాన్ని సాధించేందుకు అండగా ఉంటా.. పి 4 విధానాన్ని తీసుకువస్తున్నాం.. స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతాం అన్నారు చంద్రబాబు.. పొదుపు సంఘాలు పెట్టినప్పుడు కొందరు ఎగతాళి చేశారు.. ఆరోజు వేసిన విత్తనం ఈరోజు ఎంత ఎదిగిందో అందరూ చూస్తున్నారు.. గ్రామాల్లో డైరీ పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలి.. ప్రస్తుతం జనాభా పెరగాల్సిన అవసరం ఉంది.. దీనిని బాధ్యతగా తీసుకోవాలి.. కొన్ని దేశాల్లో మనుషుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది.. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఈ ప్రాంతానికి నీటి సమస్య ఉండేది కాదు.. నదుల అనుసంధానాన్ని కూడా చేస్తాం.. విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సోలార్ ..విండ్ ఎనర్జీని తీసుకువస్తున్నాం.. ప్రపంచంలోనే ఉత్తమ విధానాలను తీసుకువచ్చి అమలు చేస్తాం.. కందుకూరి ప్రాంతంలో 18వందల ఎకరాలను గర్భకండ్రిగ కింద పెట్టారు.. ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం.. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం ఖర్చు పెట్టకుండా కాలయాపన చేసింది.. స్వచ్ఛభారత్ కింద ఇచ్చిన నిధులను కూడా పూర్తిగా ఖర్చుపెట్టలేదన్నారు..


GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595




# తెలంగాణలో ఎమ్మెల్సీ కోడ్

## రేషన్ కార్డుల జారీలో కొంత ఆలస్యం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతోంది. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ-సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ-సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ-సేవలో తిరిగి దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం కానుందని సమాచారం. ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంగనర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇది ముగిసేవరకు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోనుంది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎలక్షన్ ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవనుందని తెలుస్తోంది. అయితే కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ మాత్రం కొనసాగుతుందని.. ఇది నిరంతర ప్రక్రియ అని, మీ-సేవా కేంద్రాల్లో అప్లయ్ చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అంటున్నారు.




## నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

### డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని భట్టి అన్నారు.

## గుట్టలో స్వర్ణగోపుర మహాకుంభ సంప్రోక్షన

### 19 నుంచి 23 వరకు ఐదురోజుల పాటు ప్రతిష్ట

**యాదగిరిగుట్ట,(క్రైమ్ మిర్రర్):** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి స్వర్ణ దివ్యవిమాన గోపుర మహాకుంభ సంప్రోక్షణకు సన్నాహాలు మొదలయ్యాయి. ఈ నెల 19 నుండి 23 వరకు ఐదు రోజుల పాటు స్వర్ణ దివ్యవిమాన గోపుర మహాకుంభాభిషేక ప్రతిష్టా మహోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా 'పంచకుండాత్మక సుదర్శన నృసింహ మహాయాగం' నిర్వహించడానికి కొండపైన ప్రధానాలయ ఈశాన్య దిశలో యాగశాల ఏర్పాటు చేశారు. ఇక ఈ నెల 23న స్వర్ణమయమైన దివ్యవిమాన గోపురానికి పవిత్ర నదీ జలాలతో మహాకుంభాభిషేకం నిర్వహించనున్నారు. అనంతరం దివ్యవిమాన గోపురంపై ఉన్న సుదర్శన నారసింహచక్రానికి సంప్రోక్షణ పూజలు చేసి స్వర్ణ విమానగోపురాన్ని స్వామివారికి అంకితం చేయనున్నారు. 23న నిర్వహించే మహాకుంభ సంప్రోక్షణకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు హాజరుకానున్నారు. ఐదు రోజుల పాటు నిర్వహించే పంచకుండాత్మక మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవంలో సామాన్య భక్తులు సైతం పాల్గొనే అవకాశం కల్పిస్తున్నట్లు ఈవో తెలిపారు.

## విద్యుత్ ఏడీఈ సతీశ్‌రెడ్డి ఆదాయం వందకోట్లపైనే

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ గచ్చిబౌలిలో విద్యుత్ శాఖ ఏడీఈ సతీశ్‌రెడ్డి ఆదాయం వందకోట్లుగా ఉంటుందని అంచనా వేశారు. రూ.50వేలు లంచం తీసుకుంటూ శుక్రవారం ఏసీబీ అధికారులకు చిక్కారు. దీంతో ఆయన నివాసంతోపాటు వివిధ ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో 22 ఎకరాల వ్యవసాయ భూమి, ఓపెన్ ప్లాట్లు, విల్లా, భవనాలు ఉన్నట్టు గుర్తించారు. ఈ స్థిరాస్తుల మార్కెట్ విలువ రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏడీఈ నివాసంలో స్థిరాస్తి పత్రాలు, బంగారం, నగదు స్వాధీనం చేసుకున్నారు. సోదాల అనంతరం సతీశ్‌రెడ్డిని రిమాండ్‌కు తరలించారు. కస్టడీకి తీసుకొని విచారిస్తే మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశముందని భావిస్తున్నారు.

## ఫోన్‌చేస్తే కులగణన సర్వే అధికారుల రాక

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కులగణన సర్వేలో పాల్గొనని వారి వివరాల నమోదుకు రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఈనెల 16 నుంచి 28 వరకు నమోదు చేసుకోవచ్చని సూచించింది. కులగణన వివరాల నమోదుకు టోల్‌ఫ్రీ నంబర్ 040-211 11111ను ఏర్పాటు చేసింది. ఎన్యుమరేటర్లు.. ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేయనున్నారు. ఎంపీడీవో కార్యాలయం, వార్డు ఆఫీసులకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్టు అధికారులు వెల్లడించారు. కులగణన సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదని అధికారులు లెక్కతేల్చారు.

## కూతురుతో చనువుగా ఉంటున్నందుకు కక్ష

### యువకుడిని హత్య చేసిన బాలిక తండ్రి

**సంగారెడ్డి, (క్రైమ్ మిర్రర్):** తన కూతురిని ప్రేమిస్తున్నాడని ఓ యువకుడిని బాలిక తండ్రి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. మెగ్యానాయక్ తండాలో 9 తరగతి చదువుతున్న ఓ బాలికతో దశరథ్(26) చనువుగా ఉంటున్నట్లు బాలిక తండ్రి గోపాల్ అతడిపై కక్ష పెంచుకున్నాడు. తీవ్ర ఆగ్రహంతో రగిలిపోతున్న గోపాల్.. తన కూతురుతో సన్నిహితంగా ఉంటున్న దశరథ్‌ను అంతమొందించాలనుకున్నాడు. ఈ క్రమంలోనే దశరథ్‌ను హత్య చేసిన బాలిక తండ్రి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. నిజాంపేట మండల శివారు అటవీప్రాంతంలో యువకుడి మృతదేహాన్ని తగలబెట్టినట్టు సమాచారం. అనంతరం నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన గోపాల్ లొంగిపోయాడు.

# ఏ లెక్కన 42శాతం రిజర్వేషన్లు ఇస్తారు

### జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి

### బిసి జనాభాపై తప్పడు లెక్కలు సరికాదు

### గ్రామాల వారీగా సర్వే నివేదిక బయటపెట్టాలి

### జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్



**ఖమ్మం, (క్రైమ్ మిర్రర్):** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు.గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు.

# గిరిజన జాతి కోసం త్యాగం చేసిన సేవాలాల్

### ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాలి

### జయంతి వేడుకల్లో మాజీమంత్రి శ్రీనివాసగౌడ్



**మహబూబ్‌నగర్,క్రైమ్ మిర్రర్):** గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆయన ఆలోచనలు ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రస్తుత తరం మీద ఉందని చెప్పారు. గిరిజనులకి రాజ్యాధికారం కల్పించేందుకు తండాలను కేసీఆర్ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన హయాంలో మహబూబ్ నగర్ నియోజక వర్గ పరిధిలోని తండాల్లో రోడ్లు, తాగునీటి సౌకర్యం, కమ్యూనిటీ హాల్స్, గ్రామపంచాయతీ భవనాలు, క్రిడా ప్రాంగణాలు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించినట్టు చెప్పారు. గిరిజన భవన్, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలంతో పాటు రూ 1.10 కోట్ల నిధులు ఇచ్చి పనులు పూర్తి చేయించినట్టు చెప్పారు. గిరిజన విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక వసతి గృహాలు నిర్మాణం చేసిన్నట్టు తెలిపారు.కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు,పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ నాయక్, రాంలక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, గణేష్, కిషన్ పవర్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సికింద్రాబాద్‌లో గంజాయి కలకలం రేపుతోంది. 15 కేజీల గంజాయిని ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ సీజ్ చేశారు. ఒరిస్సా నుండి సికింద్రాబాద్ మీదుగా ఉత్తర్‌ప్రదేశ్‌కు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో టాస్క్‌ఫోర్స్ టీమ్ మాటు వేసి పట్టుకున్నారు. ఉత్తర్?ప్రదేశ్ నుండి ఒరిస్సా వెళ్లి గంజాయి కొనుగోలు చేస్తున్నాడు కేటుగాడు. పోలీసులకు ఏమాత్రం అనుమానం రాకుండా కొనుగోలు చేసిన గంజాయితో ఒరిస్సా నుండి సికింద్రాబాద్ చేరుకుంటున్నాడు. యూపీ నుండి తన స్నేహితుడిని పిలిపించి గంజాయి అప్పగిస్తున్నాడు. తను కాకుండా తన స్నేహితుడితో గంజాయి స్మగ్లింగ్ చేయిస్తున్నాడు. ఈ గ్యాంగ్ యూపీలో గంజాయి విక్రయిస్తుంది. అయితే.. సికింద్రాబాద్‌లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ ఈ గ్యాంగ్ ఆట కట్టించింది. ఔఆఖా యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఇదిలా ఉంటే.. ఐదురోజుల క్రితం సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్ పరిధిలో భారీగా గంజాయి పట్టుకున్నారు పోలీసులు. కారులో దాదాపు 10 కిలోల గంజాయిని తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడింది. గంజాయి తరలిస్తున్న ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను అరెస్ట్ చేశారు. అనంతరం పట్టుబడిన గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఇద్దరు హైదరాబాద్ లో ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా పని చేస్తున్నారు. ఆంధ్ర నుంచి హైదరాబాద్ కి గంజాయి అక్రమరవాణా చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

## కులగణన చేస్తే..రాహుల్ కులం చెబుతారు

### బిజెపి విమర్శలకు పిసిసి చీఫ్ ఎదురుదాడి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రధాని మోడీ బీసీ కాదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కాకరేపుతున్నాయి. సీఎం రేవంత్ కామెంట్స్‌కు బీజేపీ నేతలు ధీటుగా బదులిస్తున్నారు. మోడీ కులం గురించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతమో చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు. ఈ క్రమంలో బండి సంజయ్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు.శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై బీజేపీ ఎంపీలు బట్టేబాజ్ మాటలు మాట్లాడ్తున్నారని మండిపడ్డారు. దేశం కోసం తూటాలకు బలై ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబ గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కులానికి అతీతంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వానికి దమ్మెంటే.. దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీల పట్ల కేంద్రానిది స్టాండ్ ఏందో చెప్పండి.. అప్పుడు రాహుల్ గాంధీ కులం గురించి చెబుతారని సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ కులం అడగడం ఎందుకు..? బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేయిస్తే.. రాహుల్ గాంధీనే ఆయన కులం ఏదో చెప్తారు. రాహుల్ గాంధీనే సర్వేకి వెళ్ళిన వారికి సంతకం పెట్టి మరీ ఆయన కులం, మతం ఏంటో చెప్తారు. దమ్ముంటే దేశవ్యాప్తంగా కుల గణన చేయండి' అని బీజేపీ నేతలకు మహేష్ గౌడ్ ఛాలెంజ్ విసిరారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. హాట్ కామెంట్స్ చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఎడిటోరియల్



# పసుపు ఎగుమతుల ద్వారా విదేశీ మారకం

### ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతం భారత్‌దే

### మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తే దూసుకెళ్లడం ఖాయం

నిజామబాద్ కేంద్రంగా పసుపు బోర్డుల ఏర్పాటైనందున ఇక పసుపును అంతర్జాతీయంగా ఉత్పత్తి చేసి, ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాల్సి ఉంది. ఇందుకు బోర్డు కార్యాచరణ కు దిగాలి. పసుపు బోర్డుకి సంబంధించిన ఈ విజయగాథ నిజామాబాద్ రైతుల పోరాట పటిమను, కృషిని, పట్టుదలని ప్రతిబింబిస్తోంది. దేశవ్యాప్తంగా ఇతర రైతులకు కూడా ఇది ఒక ఆదర్శంగా నిలిచింది. నిజామాబాద్‌తో పాటు జగిత్యాల, ఆదిలాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు విరివిగా పండుతుంది. ఎపిలోని కొన్ని ప్రాంతాల్లో కూడా పసుపు పండుతుంది. మన పసుపు ఎక్కువగా బంగ్లాదేశ్, యూఏఈ, అమెరికా, మలేషియాకి ఎగుమతి అవుతున్నది. కాగా, వ్యవసాయ విభాగానికి అందించే సబ్సిడీలు నేరుగా

రైతులకు చేరాల్సిన అవసరం ఉంది. రైతులు, వ్యవసాయ పరిశ్రమల మధ్య లాభాలను సమానంగా పంచుకోవాలి. రైతులు వ్యవసాయానికి ఖర్చుచేసే ప్రతి రూపాయి దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది.

గత సంవత్సరం, 2023-24, భారతదేశంలో 3.05 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో 10.74 లక్షల టన్నుల ఉత్పత్తితో పసుపు సాగు చేయబడింది. ప్రపంచ పసుపు ఉత్పత్తిలో 70శాతంనకు పైగా భారతదేశం పండిస్తోంది. మన దేశంలో 30 రకాల పసుపు ఉత్పత్తి అవుతోంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారు, వినియోగదారు, ఎగుమతిదారు. ప్రపంచ వాణిజ్యంలో భారతదేశం 62శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. 2023-24లో, 226.5 మిలియన్ డాలర్ల విలువైన 1.62 లక్షల టన్నుల పసుపు ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. భారతదేశం నుంచి పసుపు ఎగుమతులు 2030 నాటికి బిలియన్ డాలర్లకు పెరుగుతాయని అంచనా. ఇకపోతే పసుపుబోర్డుకు ముందు స్పైసెస్ బోర్డు అన్నారు. నిజానికి దీనిని 1987 కేరళలోని కొచ్చిన్ లో 52 సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల ఎగుమతిని ప్రోత్సహించడానికి, అభివృద్ధి చేయడానికి స్థాపించారు. పసుపు కూడా స్పైసెస్ బోర్డు పర్యవేక్షణలో ఉండేది. కానీ అంత ప్రాధాన్యం ఉండేది కాదు. కాబట్టి ప్రత్యేక బోర్డు సాధనకు 2019 లోక్ సభ ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను గెలిపించి, పసుపు రైతుల గళం ఢిల్లీలో వినిపించాలనుకున్నారు. 2020లో కేంద్రం నిజామాబాద్‌లో స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం, ఎక్సటెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ సెంటర్ 'ట్రేడ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫర్ ఎక్స్‌పోర్ట్ స్కీమ్'ని అమలుపరుస్తూ పసుపు సాగుకు మౌలిక వసతులు కల్పిస్తూ ఎగుమతులకు పెంపొందించడానికి దోహదపడింది. కానీ, పసుపు రైతులు ప్రత్యేక బోర్డు కావాలని పట్టుబట్టారు. రైతుల అలుపెరగని పోరాటాన్ని గుర్తించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలమూరు ప్రజాగర్జన సభలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత సంక్రాంతి పండుగ సందర్భంగా నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ప్రారంభోత్సవం చేశారు. ఇది ఓ విజయమైతే...రైతులు పంటలను పండించి, ఆదాయం పొందితే అంతకుమించిన విజయం ఉండదు.



# పంటల ఉత్పత్తి..ఎగుమతులపై కార్యాచరణ కావాలి !

భారతదేశంలో వాణిజ్యపంటలకు కొదువ లేదు. మనదేశ ప్రజలకు అవసరమైన అన్ని రకాల వాణిజ్య పంటలతో పాటు, ఉప్పులు,పప్పులు పండుతాయి. నూనెగింజలు పండుతాయి. అందులో పసుపు, మిర్చి, పత్తి, ధనియాలు, అల్లం, వెల్లుల్లి, వేరుశనగ, నువ్వులు, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో పాలు రకరకాల వరిధాన్యం కూడా పండుతుంది. మన నేలలో ఈ పంటలకు అనువుగా ఉన్నాయి. నేలలకు అనువుగా మనకు నదులు, సరస్సులు ఉన్నాయి. క ష్టపడి పండించేందుకు అన్నదాతులు సిద్దంగా ఉన్నారు. లేనిదల్లా ప్రోత్సాహం ఒక్కటే. అయినా అల్లుడి నోట్లో శని అన్నట్లుగా తిందామంటే తిండిదొరకని ఎన్నో కుటుంబాలను చూస్తున్నాం. దేశంలో పండుతున్న పంటను ప్రోత్సహించి, ప్రజలకు తిండిగింజల కొరత లేకుండా చేయడం ఒక ఎత్తు. వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించి విదేశాలకు ఎగుమతులు చేయడం మరో ఎత్తు. ఇలా ఒక్క వ్యవసాయంతోనే మన దేశ దరిద్రం తీరుతుంది. భూములు, వనరులు, మానవ వనరులు ఉన్నా ఉపయోగించే నైపుణ్యం ప్రభుత్వాలకు ఉండడం లేదు. అందుకే దేశీయంగా పంటలను ప్రోత్సహించడం లేదు. గిట్టుబాటు ధరలు కల్పించడం లేదు. దీనికితోడు అసవరమున్నా లేకున్నా అన్నీ దిగుమతి చేసుకునేం దుకు అలవాటు పడ్డాం. ఈ క్రమంలో దేశీంగా పసుపు, మిర్చి, పత్తి పంటలు విపరీతంగా పండుతున్నా ధరలు లేక రైతులు దిగాలు పడుతున్నారు. ప్రజలేమో ధరలు పెట్టి కొనలేక బాధపడుతున్నారు. ఈ వ్యత్యాసాన్ని గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. పసుపు రెండు వేల సంవత్సరాలుగా ఒక అద్భుత ఔషధంగా, సౌందర్య సాధనంగా, వంటలలో ముఖ్యమైన దినుసుగా, వస్త్రాలపై అద్దకంగా ఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా హిందువులు తమ నిత్యజీవితంలో ఏ శుభకార్యమైనా పసుపుతోనే ప్రారంభిస్తారు. భారతదేశంలో పసుపు లేని ఇల్లు ఉండదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. పసుపుతో పాటు మిర్చి, అల్లం వెల్లుల్లి కూడా వాణిజ్యస్థాయిలో పండించే సత్తా మన రైతులకు ఉంది. అలాంటి పసుపుకు బోర్డు కోసం రైతులు ఏళ్లుగా పోరాడాల్సి వచ్చింది. రైతు తలచుకుంటే పంట పండించడమే కాదు, పంటకి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించే బోర్డు ఎలా సాధించుకోవాలో కూడా తెలుసు. పసుపు బోర్డు సాధించి చూపించిన నిజామాబాద్ రైతులు దేశవ్యాప్తంగా ఎంతోమంది రైతులకు ఆదర్శంగా నిలిచారు. పసుపు బోర్డు కోసం 2006లో మొదలైన పోరాటం 2 దశాబ్దాలుగా అలుపెరగకుండా సాగింది. ఇకపోతే పంజాబ్, హర్యానా రైతులు కూడా పంటల గిట్టుబాటు ధరల కోసం ఏళ్లుగా పోరాడుతున్నారు. వారి వెనక రాజకీయ కోణాలు ఉన్నాయన్న విషయాన్ని పక్కన పెట్టి వారితో చర్చించి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ది ప్రకటించడం లేదు. ఇకపోతే తెలంగాణలో పసుసు బోర్డు ఏర్పాటయ్యింది కనుక ఇక వారి కష్టాలు గట్టెక్కాల్సిన అవసరం ఉంది. పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేసుకోవడం ఓ రకంగా రైతుల విజయానికి నాంది అనుకోవాలి. పసుపు బోర్డు సాధనలో వారు చూపిన తెగువ ఎనలేనిది. 2019 లోకసభ ఎన్నికల్లో 178 మంది పసుపు రైతులు నిజామాబాద్ ఎంపీ గా పోటీచేయడానికి నామినేషన్ వేయడం. వీరికోసం ఏకంగా ఒక్కో బూత్‌లో 12 ఈవీఎం మిషన్లు వాడాల్సి రావడం వంటివన్నీ జాతీయస్థాయిలో సమస్యను చాటాయి. వీరు దాదాపు లక్ష ఓట్లు పొందడం ఆ ప్రాంతంలో పసుపు బోర్డు డిమాండ్ ఎంత బలంగా ఉందో అనడానికి నిదర్శనంగా నిలిచింది. అంతే కాకుండా వారణాశిలో 30 మంది పసుపు రైతులు నామినేషన్ వేసి మోదీపై పోటీకి దిగారు. 2014 లోక్ సభ ఎన్నికల్లో కూడా దాదాపు 27 మంది రైతులు పోటీచేశారు. పొలాల్లో పంటలు పండించడమే కాదు, రాజకీయ చతురత కూడా ప్రదర్శించగలమని రైతన్నలు నిరూపించారు. అయితే రైతులు పోరాటాలుచేస్తే తప్ప సమస్యలు గుర్తించకుండా ప్రభుత్వాలు

కల్లబొల్లి కబుర్లు చెబుతున్నాయి. ఇదే తరహాలో మిర్చి బోర్టు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ కూడా ఉంది. నిజానికి రైతుల ఆకాంక్షల మేరకు బోర్టులు ఏర్పాటు చేయడో లేదా...పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రోత్సహించడం, ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడం ప్రభుత్వాల విధి. ఒక బోర్డుల ఏర్పటును పరిశీలిస్తే...కాఫీ ఉత్పత్తులు పెంచడానికి 1942లో బెంగళూరు కేంద్రంగా కాఫీ బోర్డును స్థాపించారు. రబ్బరులో శాస్త్రీయ, సాంకేతిక, ఆర్థిక పరిశోధనలు, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడానికి 1947లో కేరళలోని కొట్టాయంలో రబ్బర్ బోర్డును స్థాపించారు.టీ ఉత్పత్తి, ఎగుమతులు పెంచడానికి 1954లో కోల్‌కత్తాలో టీ బోర్డును స్థాపించారు. టొబాకో ఎగుమతులు పెంచడానికి1976 లో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరులో టొబాకో బోర్డు స్థాపించారు. కొబ్బరి ఉత్పాదకత పెరుగుదల, ఉత్పత్తుల వైవిధ్యీకరణపై దృష్టి సారించి దేశంలో కొబ్బరి ఉత్పత్తి, వినియోగం కోసం సమగ్ర అభివృద్ధి కోసం కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డును 1981లో కేరళలోని కొచ్చిన్ లో స్థాపించారు. ఇలా పంటల దిగుబడిని పెంచి, రైతులకు లాభాలు చేకూర్చడంతో పాటు, ఎగుమతుల ద్వారా ఆదాయం పెంచడం లక్ష్యంగా ఆయా బోర్డులను పెంచారు. అలాగే ఆయ పంటల ఉత్పత్తులపైనా ఇప్పుడు దృష్టి సారించాల్సి ఉంది. రైతులకు లాభం చేకూర్చేలా ఎగుమతులకు అనుకూల పరిస్థితులు సృష్టించడం, పంట నాణ్యతను మెరుగుపర్చడం, కొత్త వంగడాల అభివృద్ధి కోసం పరిశోధనలు నిర్వహించి సలహాలు అందించడం, పంట విస్తీర్ణాన్ని పెంచడం, అధిక దిగుబడుల కోసం కృషి చేయడం అవసరం. పసుపు సాగు, ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌ను ప్రోత్సహించడం,పసుపు రైతుల ఆదాయాన్ని పెంచడంతోపాటు పసుపు ఔషధ ప్రయోజనాలపై అవగాహన పెంచడం కోసం తాజాగా పసుపు బోర్డు ఏర్పాటు అయ్యింది. ఈ బోర్డు ద్వారా రైతులకు పసుపు తవ్వకం, ఆరబెట్టడం, ఉడకబెట్టడం, డ్రై చేయడం, పాలిష్ చేయడానికి అవసరమైన యంత్రాలను రాయితీపై అందించడం జరుగుతుంది. పసుపు పంట విత్తిన తరువాత అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వడం, నాణ్యత, దిగుబడి పెంచేలా రైతులకు సహకారం అందిస్తుంది. ఇక పసుపు పంట మార్కెటింవిగ్ కోసం అంతర్జాతీయ కంపెనీలను తీసుకువచ్చే బాధ్యత సైతం బోర్డు తీసుకుంటుంది. పసుపు పండిస్తున్న 20 రాష్ట్రాల రైతులకు ప్రత్యేక లాభం చేకూర నున్నది. అయితే పంట ఏదైనా దేశీయంగా చవకగా లభించి, ఎగుమతుల ద్వారా రైతులకు ఆర్జన చేసి పెట్టేలా పంటల విధానాన్ని ప్రభుత్వాలు అనుసరించాలి. అప్పుడే గ్రామీణ ఆర్థిక వ్యవస్త బలోపేతం కావడంతో పాటు, దేశ ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడగలదు.

# మిర్చి పంటకు దక్కని కనీస మద్దతు ధర

గుంటూరు సహా ఖమ్మం, వరంగల్ జిల్లాలు మిర్చిపంటకు పెట్టింది పేరు. ఇక్కడ అతర్జాతీయ నాణ్యతలకు అనుగుణంగా మిర్చి పండుతోంది. అయితే ఏటా రైతులు మిర్చి బస్తాలను వేసుకుని మార్కెట్ యార్డుల్లో పస్తులు ఉంటున్నా ధరలు దక్కడం లేదు. ఈ క్రమంలో మిర్చిబోర్డు కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలి. ఇప్పటికే పంటలు రాక మొదలయ్యింది. వరంగల్ ఎనుమాముల, ఖమ్మంయార్డులతో పాటు, గుంటూరు మిర్చియార్డుల్లో నిల్వలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. గిట్టుబాటు ధర రాక, ఇళ్లల్లో నిల్వ చేసుకునేందుకు అవకాశం లేక ఈ ఏడాది మిర్చి రైతులు అల్లాడుతున్నారు. ఎకరాకు లక్షన్నర రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి అవుతోంది. 15 క్వింటాలు కూడా దిగుబడి రావడం లేదు. గిట్టుబాటు ధర లభించకపోవడం లేదు. దీంతో, తీవ్రంగా నష్టపోతున్నారు. గతేడాది ఫిబ్రవరిలో క్వింటాలుకు రూ.18 వేల నుంచి రూ.20 వేల వరకు ధర పలికింది. ప్రస్తుత ఏడాది రూ.9 వేలకు నుంచి రూ.13 వేల మించి ధర లభించడం లేదు. గత వారం రోజుల్లో క్వింటాలుకు రూ.3 వేలు తగ్గింది. అయినా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. వాణిజ్య పంటల్లో పొగాకు, తేయాకు, పసుపు తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటిస్తోంది. మిర్చికి మాత్రం ప్రకటించడం లేదు. దీంతో, వ్యాపారుల దాయాదక్షిణ్యాలపై రైతులు ఆధారపడాల్సి వస్తోంది. 2018 నుంచి 2023 వరకు ధరలు మెరుగ్గా ఉన్నాయి. గత ఐదేళ్లలో సగటు ధర రూ.18 వేలకు తగ్గలేదు. గరిష్టంగా రూ.27 వేల వరకూ పలికింది. గతేడాది నుంచి ధరల తగ్గుదల ప్రారంభమైంది. మిర్చి ధరలో ఎంత భారీ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం అధ్యయనం చేయాలి. సీజన్ మొదట్లోనే ధర తగ్గితే చివరికి ఎంత పతనం అవుతుందోనని ఆందోళనగా ఉంది. నష్టాలను భరించలేము. గిట్టుబాటు ధర కల్పించాలి.గతేడాది కనీస ధర రూ.12 వేల గరిష్ట ధర రూ.20 వేల వరకు వచ్చింది. ప్రస్తుత ఏడాది కనీస ధర రూ.9 వేలు, గరిష్ట ధర రూ.13 వేలు మాత్రమే వస్తోంది. తేమ శాతం, తాలు సాకులు చూపి ధరను రూ.7 వేలకు కూడా తగ్గించేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఎగుమతులు లేవని చెబుతున్న వ్యాపారులు రోజుకు లక్ష టిక్కిలు వచ్చినా కొనేస్తున్నారని, తాము పండించిన సరుకు అంతా ఎటుపోతుందోనని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో రిటైల్ ధర కిలో రూ.200 నుంచి రూ.220 వరకు పలుకుతుండడాన్ని వారు గుర్తు చేస్తున్నారు. వారం రోజులుగా యార్డుకు సగటున రోజు 90 వేల నుంచి లక్ష టిక్కిల వరకు సరుకు వస్తోంది. ధరల తగ్గుదలపై రైతులు జిల్లాలోని ప్రజాప్రతినిధులపై రైతులు ఒత్తిడి తేగా, స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం తమ ఆర్థిక పరిస్థితి బాగా లేదని రైతులను ఆదుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల టిడిపి ఎంపిలు, ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకులు లావు శ్రీకృష్ణదేవ రాయలు ఢిల్లీలోని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం భరించాలని కేంద్రం ప్రతిపాదించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని, మొత్తం కేంద్రమే భరించాలని ఎంపిలు కోరారు. ఈ అంశంపై ఇంతవరకూ కేంద్రం నుంచి స్పందన లేదు. తక్షణం క్వింటాలుకు రూ.12 వేలు తగ్గకుండా మార్కెట్ ఇంటర్ వెన్షన్ పథకం కింద సాయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. కేంద్రం ఇంతవరకు సానుకూలంగా స్పందించకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కనీస మద్ధతు ధర క్వింటాలుకు రూ.15 వేలు ప్రకటించాలని వారు కోరుతున్నారు.

# మరోమారు వార్తల్లోకి శీష్‌మహల్

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత కేజీవ్రాల్‌ను కష్టాలు వెంటాడు తున్నాయి. ఇప్పటికే ఢిల్లీలో అధికారం కోల్పోయి.. నిరాశలో ఉన్న కేజీవ్రాల్‌కు కేంద్రం షాకిచ్చింది. 'శీష్ మహల్' అక్రమాలపై దర్యాప్తునకు కేంద్రం ఆదేశించింది. బంగ్లా పునరుద్ధరణ పనుల్లో అక్రమాలు జరిగాయాంటూ బీజేపీ ఎమ్మెల్యే విజేంద్ర గుప్తా లెఫ్టినెంట్ గవర్నర్ వీకే.సక్సేనాకు ఫిర్యాదు చేశారు. ఎల్జీ ఆదేశాలతో ఫిబ్రవరి 13న కేంద్ర ప్రజా పనుల శాఖ నివేదిక సమర్పించింది. తాజాగా పునరుద్ధరణలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలంటూ కేంద్రం ఆదేశించింది. ప్రభుత్వ ఖజానాను విలాసవంతమైన వస్తువులకు ఖర్చు చేశారని బీజేపీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ దర్యాప్తుకు ఆదేశించింది. దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో 6 ఫ్లాగ్‌స్టాఫ్ బంగ్లాను పునరుద్ధరణకు ఆప్ ప్రభుత్వం భవన నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలపై విచారించి సమగ్ర నివేదిక తయారుచేయాలని కేంద్రం

సీపీడబ్ల్యూడీని ఆదేశించింది. అధికారిక నివాసానికి పొరుగునున్న నాలుగు ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా విలీనం చేసి విలాసవంతమైన శీష్‌మహల్ ను విస్తరించారని ఢిల్లీ భాజపా అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా ఆరోపించారు. ఆ ఆస్తుల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ రాశారు. దేశ రాజధానిలో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక నూతన ముఖ్యమంత్రి శీష్‌మహల్‌లో ఉండబోరని పేర్కొన్నారు. ఢిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ ఆప్ మోసాలకు ఆ మహల్ ఓ ఉదాహరణ అంటూ భాజపా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లింది. నాలుగు కోట్ల మందికి ఇళ్లు కట్టించామని, కానీ.. తానేమీ అద్దాల మేడ కట్టుకోలేదని ప్రధాని మోదీ దుయ్యబట్టిన సంగతి తెలిసిందే. ఆప్ ప్రభుత్వంపై వచ్చిన ఈ అవినీతి ఆరోపణలు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీని దెబ్బతీశాయి. భాజపాకు విజయాన్ని కట్టబెట్టాయి. అందుకే విమర్శలకు తావులేకుండా ఆ బంగ్లాకు దూరంగా ఉండాలని భాజపా యోచిస్తున్నట్లు సమాచారం.ఈ బంగ్లాలో 2015 నుంచి 2024 వరకు కేజ్రీవాల్ నివాసం ఉన్నారు. ఆ సమయంలో బంగ్లా పునర్ నిర్మాణ పనుల్లో ప్రభుత్వ ఖజానాను వృథా చేశారని బీజేపీ ఆరోపించింది. మొత్తానికి ఆప్ అధికారాన్ని కూడా కోల్పోయింది. ఇక 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఈ నేపథ్యంలో ఆప్ హయాంలో జరిగిన అవకతవకలపై కేంద్రం దృష్టి సారించింది. ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. బీజేపీ 48, ఆప్ 22 స్థానాలు గెలుచుకుంది. ఇక ముఖ్యమంత్రి పేరును ఇంకా ప్రకటించలేదు. ఇందుకోసం అధిష్ఠానం తీవ్ర కసరత్తు చేస్తోంది. మహిళలకు ఛాన్స్ ఉండొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇంకోవైపు కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మకు ముఖ్యమంత్రిగా అవకాశం ఉండే ఛాన్సుందని వార్తలు వినిపిస్తున్నాయి.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15-2-2025


# సంత్ సేవాలాల్ మహారాజు 286వ జయంతి వేడుకలు...



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 15 (క్రైమ్ మిర్రర్ ): సంత్ సేవాలాల్ మహారాజు 286వ జయంతి వేడుకలు భద్రాచలం గిరిజన అభ్యుదయ భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా జాతి ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ జాతిని ఒకే తాటిపై నడిపించిన మహనీయుడు అని, ఆయన అడుగుజాడ లో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి గిరిజన బిడ్డ కృషి చేయాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బందారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ జాతీ ఐక్యత కోసం అందరం పాటుపడాలని, పిలుపునిచ్చారు. లంబాడీలు దేవుడిగా భావించి సంత సేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని, తల్లి దండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్ధకత చేకూర్చుకోవాలని సూచించేవారని, ఒక సంఘ సంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్కృతి సాంప్రదాయాల పరి రక్షకుడు, జాతి ఉద్దారకుడు, భారత దేశంలో 10 కోట్ల కు పై చిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు. చత్రపతి శివాజీ, గురునానక్ , గౌతమ బుద్ధుడి లాంటి మహనీయులు ప్రజల జీవన విధానం కొరకు ఏ విధంగా పాటుపడ్డారో, లంబాడి బంజారా తెగల జీవన విధానం బాగుపడటానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని, అటువంటి మహనీయుల కోవకు చెందిన వాడే సంత్ సేవలల్ మహా రాజ్ అని, మన భారత దేశంలోనే కాక కర్ణాటక నుండి ఉత్తరప్రదేశ్ వరకు రాజస్థాన్ నుండి తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఉన్న బంజారా జాతి జీవన విధానం కొరకు ఆయన పాటుపడ్డారని, దేశంలోని గోరు బంజారాల కు స్ఫూర్తిని నింపిన మహానుభావుడు అని, సంచార జీవితం నుండి ప్రతి బంజారా తెగలను తండ జీవితం వైపు మళ్ళించారని, మద్యం మాంసాలను మాన్పించే ప్రయత్నం చేశాడని, బంజారా తెగల అభివృద్ధికి దేశమంతటా సంచారం చేసి హితబోధ చేశాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్ డి ఓ డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గన్య, దుమ్ముగూడెం తహసీల్దార్ మామిది అశోక్, ఏ టీ డి ఓ అశోక్, సి.సి రామ్ నాయక్, కల్లూరి వెంకటేశ్వర్లు, భద్రాచలం బంజారా సంఘ నాయకులు బాదావత్ బ్యాన్సీ లాల్, వాంకుడో కృష్ణ నాయక్, గోవింద్, భూక్యా రంగా, భూక్యా బాల్య నాయక్, బాణోత హరీష్ చంద్ర నాయక్, బాణోత్ రాముడు, బోద వీరన్న, భూక్యా శ్వేత, భూక్యా రంజిత్, ఎల్ వెంకటేశ్వర్లు, భూక్యా వెంకటేశ్వర్లు, మలోత్ భీమా, భూక్యా సాయి కౌశిక్, దేవ, రవి,మోహన్ లాల్,తర చంద్, , నాగులు, బి.వీరన్న ,బిచ్చ, తేజవత్ బలు, సరియా, ప్రిన్సిపాల్ వీరు నాయక్, కోటేశ్, బానోత్ మధర్, బాదావత్ రాంబాబు, బానోత్ హర్జి, భూక్యా సింధు, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

వాజేడు, ఫిబ్రవరి 15, క్రైమ్ మిర్రర్ న్యూస్: అడవుల సంరక్షణపై అవగాహన కొరకు వాజేడు మండలంలోని చెరుకూరు బీట్ పరిధిలోగల ముల్కనపల్లి గ్రామస్తులకు, పూసూరు బీట్ పరిధిలోని మండపాక గ్రామస్తులకు అటవీశాఖ సిబ్బంది శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ సిబ్బంది మాట్లాడుతూ అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన ప్రాంతంలోని అటవీలో జంతువులు ఎక్కువగా ఉన్నందున అటవీ ప్రాంతాల్లో పొరపాటున కూడా మంటలు పెట్టవద్దని, ఒకవేల అటవీ ప్రాంతంలో మంటలు చెలరేగినట్లయితే తక్షణమే అటవిశాఖ సిబ్బందికి సమాచారం అందించాలని, చీపుర్ల సేకరణ చేసేవాళ్ళు జాగ్రత్తలు పాటించాలని, అడవులలో జీవరాశులు వాటి ఆవాసాలు కోల్పోతున్నాయని, అటవీ ప్రాంతాల్లో ఉండే జంతువులకు హాని కలిగించవద్దని, ఔషధ మొక్కలు అంతరించిపోతున్నాయని, అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ నారాయణ, బీట్ ఆఫీసర్ లు చరణ్, పద్మ, అటవీ శాఖ బేస్ క్యాంప్ సిబ్బంది, జనార్ధన్ రాంబాబు, అటవీ శాఖ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 15 (క్రైమ్ మిర్రర్ ): సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.జిల్లా పరిధిలోని పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, కాలనీలు మరియు ఇండ్ల పరిసరాలలో సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శనివారంఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు.దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాలోని ప్రధాన రహదారులు,ముఖ్యమైన ప్రదేశాలలో కెమెరాలను ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు పరిశ్రమల యాజమాన్యాలు, వ్యాపారస్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇప్పటికే జిల్లాలో నమోదైన చాలా కేసులలో సీసీ కెమెరాల ద్వారా నిందితులను పట్టుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు మరియు కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. నేరాలను ఛేదించడంతోపాటు నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారిందని అన్నారు. కావున జిల్లా ప్రజలందరూ పోలీస్ యంత్రాంగానికి సహకరిస్తూ తాము నివసించే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



## అసంపూర్తి ప్రభుత్వ పనులకు బిల్లులు నిలుపుదల చేయాలి

### అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

### ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం

వాజేడు, ఫిబ్రవరి 15, క్రైమ్ మిర్రర్ న్యూస్: ములుగు జిల్లా వాజేడు మండలంలో అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, నాసిరకంగా పనులు చేపట్టి, అసంపూర్తిగా చేసిన పనుల బిల్లులను నిలుపుదల చేయాలని, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ శ్రీనివాసరావు కు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ కి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు జెజ్జరి దామోదర్ మాట్లాడుతూ 2022వ సంవత్సరం నుండి 2024వరకు పలు అభివృద్ధి పనులైన మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలలు, గ్రామాలలో సిసి రోడ్లు, నిర్మించేందుకు పనులు దక్కించుకున్న గుత్తేదారులు అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా, పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, అరకొర పనులు చేసి అధికారులను ప్రసన్నం చేసుకొని బిల్లులు పొంది ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారని అన్నారు. అసంపూర్తిగా ఉన్నటువంటి అభివృద్ధి పనులను అధికారులు ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, పూర్తిస్థాయిలో పనులు పూర్తయినటువంటి వాటికి మాత్రమే బిల్లులు చేయాలని, అసంపూర్తిగా ఉన్నటువంటి పనులకు బిల్లులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల గ్రామాలలో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని, వారికి అండదండలు అందిస్తున్న అధికారులపై ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చల కృష్ణబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు

### పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్



వాజేడు, ఫిబ్రవరి 15, క్రైమ్ మిర్రర్ న్యూస్: ఇసుక అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పేరూరు ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల రాంపూర్, భీమారం ఇసుక క్వారీలను రెవిన్యూ డిపార్ట్మెంట్ వారితో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇసుక క్వారీ యాజమాన్యానికి, ఇసుక రవాణా దారులకు సరైన డీడీలు లేకుండా, ఒక లారీ బదులు మరొక లారీలో ఇసుక తరలించిన, సూచించిన మేరకు కాకుండా ఇసుక అధిక లోడుతో తీసుకువెళ్లిన, క్వారీ నిర్వహించు యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన, జేసిబి లోడింగ్ చార్జీలు వసూలు చేసిన, ఇంకేమైనా అక్రమాలకు పాల్పడినట్లయితే వారిపై చట్టరీత్యా తగు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రెవెన్యూ శాఖ వీఆర్ఏలు ఉదయ, తిరుపతమ్మ, తదితరులు ఉన్నారు.

## భారత్ వికాస్ పరిషత్ విద్యా వికాస్ ఉపకార వేతనాల చెక్కులు అందజేత

### కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపురం మండల విద్యాధికారి శ్రీనివాస్



చౌటుప్పల్, ఫిబ్రవరి 15, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): పేద విద్యార్థుల చదువుల కోసం విద్యా వికాస్ ఉపకార వేతనాలను అందజేస్తున్నట్లు భారత్ వికాస్ పరిషత్ దక్షిణ భారత సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ అన్నారు. శనివారం భారత్ వికాస్ పరిషత్ కొమరంభీమ్ శాఖ చౌటుప్పల్ ఆధ్వర్యంలో నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపకారవేతనాలకు మంజూరైన విద్యార్థులకు సి చందన, జి సోనీ, ఎం అక్షయ, ఎస్ మహాలక్ష్మి లకు నారాయణపురం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, బీవీపీ దక్షిణ సంయుక్త కార్యదర్శి పసుపులేటి నరేంద్ర కృష్ణ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ... సమాజంలో ఉన్న నిరుపేద విద్యార్థులకు తోడుగా నిలబడుతున్న బీవీపీ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరంభీమ్ శాఖ అధ్యక్షులు చీకురి వెంకటేశం గౌడ్, సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు, సేవా కన్వీనర్ బోయిన వెంకటేష్, సభ్యులు అంతటి నరేష్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.


## భుంపల్లి గ్రామంలో రెండు పూరి గుడిసెలు దగ్ధం





కామారెడ్డి క్రైమ్ మిర్రర్: కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం భుంపల్లి గ్రామంలో శనివారం రెండు పూరి గుడిసెలు దగ్ధం అయ్యాయి.రూ 3 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని,మా పూరి గుడిసెలు పూర్తిగా కాలిపోయాయని ఎస్.రాజశేఖర్,ఎస్.భాస్కర్ ఇల్లు దగ్ధం అయినా బాధితులు వాపోయారు.ఎవరు లేని సమయంలో అగ్ని ప్రమాదం సంభవించిందని తెలిపారు.గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా నిప్పంటించారా,లేక ప్రమాదవశాత్తు జరిగిందా అనేది తెలియాల్సి ఉంది.ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి వారికి నివాస గృహాలు కల్పించాలని,నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.నివాస గుడిసెలు పూర్తిగా కాలిపోవడం జరిగింది.వంటసామాగ్రి,బట్టలు వివిధ వస్తువులు పూర్తిగా కాలిపోయాయి.అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు.

## చిలువేరు వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 15(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సిపిఐ మండల నాయకులు చిలువేరు అంజయ్య – అరుణ దంపతుల ఏకైక కుమారుడు మల్లికార్జున్ – రాజేశ్వరి దంపతుల వివాహము శ్రీ రాఘవేంద్ర గార్డెన్%ఐ% ఫంక్షన్ హాల్ లో వారి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుల బాలకృష్ణ, నోముల మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ కొన్ రెడ్డి నరసింహ, రాచకొండ రమేష్ బాబు, చిలుకూరి శీను, చిలువేరు అంజయ్య, పాలకూర స్వామి గౌడ్, బద్దుల మురళి యాదవ్ తదితరులు

# మాదిగల ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**జుక్కల్ క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మరియు రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు చిత్రపటాలకు శనివారం పాలాభిషేకం చేసిన తెలంగాణ ఎమ్మార్పీఎస్ జుక్కల్ మండల అధ్యక్షులు ఆయిల్ వార్ మారుతి మాదిగ పాలభిషేకం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....30 సంవత్సరాలుగా పోరాడుతున్న మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేనని,కృతజ్ఞతలు తెలిపారు.గతంలో సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ,రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకోవచ్చని ఆరుగురు జడ్జిలు తీర్పునివ్వగా మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి అమలు చేశారన్నారు.ఎన్నో పోరాటాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని 30 ఏళ్ల వర్గీకరణ ఉద్యమంలో ఎంతో మంది మాదిగలు అమరులయ్యారని వారి త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ జరిగిందన్నారు.వర్గి కరణ అనంతరం మాదిగలకు 9% రిజర్వేషన్లు వచ్చాయని (%లూ%)లో



ఉన్న ఒక శాతం కలిపి మొత్తం 10% రిజర్వేషన్ వచ్చిందన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రికి,మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎస్ బాలాజీ,ప్రధాన కార్యదర్శి విభత్వార్,సూర్యకాంత్,కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు రమేష్ దేశాయ్,యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ పటేల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాదిగ ఉపకులాల మేధావులు విద్యావంతులు సీనియర్ నాయకులు జి.నాగనాథ్,జి గంగారాం,వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**జుక్కల్ క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో శనివారం శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ....బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సమాజ హితం కోసం ఆయన చూపిన మార్గం సదా అనుసరణీయమని,సేవాలాల్ మహారాజ్ బోధనలను సమాజంలోకి తీసుకెళ్లడంతో పాటు మన వంతుగా వాటిని పాటించడానికి కృషి చేద్దాం అని అన్నారు.మనిషిగా పుట్టి మహర్షిగా మారి,బంజారాల జీవితాల్లో వెలుగులు నింపి,నేడు అదే జాతి జనుల ద్వారా దైవత్వాన్ని పొంది పూజింపబడుతున్న ఆదర్శమూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంజారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## వైటిపిఎస్ ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో వేడిచేసిన బూడిదపై పడిన ప్రమాదంలో గాయపడిన కార్మికులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) పరామర్శించారు. హైదారాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను స్వయంగా కలసి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఈ సందర్భంగా బీఎల్ఆర్, బిహెచ్ఇఎల్, పవర్ మెక్ ప్రతినిధులు, కాంట్రాక్టర్ సత్యనారాయణతో ఫోన్ ద్వారా మాట్లాడి, గాయపడిన కార్మికులకు అవసరమైన అన్ని వైద్య సేవలు సమర్థవంతంగా అందించాల్సిందిగా ఆదేశించారు. ముఖ్యంగా తీవ్రంగా గాయపడిన ముగ్గురు పూర్తిగా కోలుకొని ఇంటికి చేరే వరకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాలని సూచించారు.అనంతరం బాధితుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, వారికి ధైర్యం చెప్పి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

## బొగ్గులకుంట తండాలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని బొగ్గులకుంట తండాలో ప్రపంచ బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని శనివారం జగదంబ మాత,సేవలాల్ మహారాజ్,రామారావు మహారాజ్ ల పూజా కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమంతో పాటు బంజారా పాటలతో మహిళలు నృత్యాలు చేస్తూ సేవాలాల్ మహారాజ్ పాటతో పాటు సేవాలాల్ మహారాజ్ పలనో (డోలి) కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ కాట్రొత్ రవీందర్ నాయక్,బ్యాంక్ మేనేజర్ హరి,పోస్టల్ డిపార్ట్మెంట్ ప్రేమ్,గ్రామ పెద్దలు లచ్చిరాం,సకురాం,సవాయి సింగ్,పూజారి సంగ్యా మాహారాజ్,గ్రామ యువకులు,మహిళలు పాల్గొన్నారు.



# సేవలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ





**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవలాల్ ఆశయాలు ఆదర్శనీయం, ఆచరణీయమని మిర్యాలగూడ, నకిరేకల్, తుంగతుర్తి శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్), వేముల వీరేశం, మందుల సామేలు పేర్కొన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలో సంత్ సేవలాల్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఎంపిడిఓ కార్యాలయం నుండి బంజారా భవన్ వరకు బంజారా సంప్రదాయ నృత్యాలు, ఆటపాటలతో ర్యాలీ నిర్వహించగా, ఈ కార్యక్రమం ప్రజలను ఆకట్టుకుంది. అనంతరం బంజారా భవన్‌లో మహాబోగ్ బండరో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, బంజారా ప్రజలు ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని, సేవలాల్ సూచించిన మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలు సమాజ అభివృద్ధికి మార్గదర్శకమని పేర్కొన్నారు.జయంతి ఉత్సవాలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ నారాయణ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు ఎన్. హరిబాబు, జవహర్, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్, మాజీ ఎంపీపీ నందిని రవితేజ, హాతిరాంనాయక్, డి. చిట్టిబాబు, నాగునాయక్, సిద్దునాయక్, డి. రవి నాయక్, మాన్య నాయక్, లింగా నాయక్, ఎంఇఓలు రవినాయక్, బాలాజీ నాయక్, లక్ష్మణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.ఇవే కాకుండా, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, శ్రీహరి, జవహర్, రవినాయక్, తిరుపతి, భాష్య, భీమ్లు, భాబుసింగ్, చందు, సేవా, మంగ్య నాయక్, అశోక్, గణేష్, మోహన్, అరుణ, సైదులు, కృష్ణకాంత్, మాజీ కౌన్సిలర్ రవినాయక్, రమేష్ నాయక్ తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష సామాగ్రి,వస్తువులు పంపిణీ

### గర్రేపల్లి నారాయణ గౌడ్ జ్ఞాపకార్థం గ్రామంలో బెంచ్ ల ఏర్పాటు.

### గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం.

### గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు.

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంథనిరఘు ఫిబ్రవరి 15 న్యూస్ :** రామగిరి మండలం సుందిల్ల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గర్రేపల్లి నారాయణ గౌడ్ జ్ఞాపకార్థం శనివారం సుందిల్ల గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్సిల్స్,మరియు ఇతర సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది.అలాగే గర్రే పల్లి నారాయణ గౌడ్ జ్ఞాపకార్థం గ్రామంలో గ్రామస్థులు సౌకర్యార్థం సిమెంట్ బెంచ్ లు ఏర్పాటు చేయడం జరిగింది.

**ఈ సందర్బంగా గర్రె పల్లి ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ...**

మా పెదనాన్న మరణం తీరని లోటని ఆయన జ్ఞాపకాలు చిరస్మరణీయమని,అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం ఆనందంగా ఉందని రాబోవు రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని,రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు కూడా అందజేస్తామని తెలిపారు.

**తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చిబాబు మాట్లాడుతూ...**

విద్యార్థులు పరీక్షలకు చదవడానికి ముందే గోల్ సెట్ చేసుకోవడం వల్ల చదవాలని అనిపిస్తుందని,చదివేటప్పుడు చదువుతున్న అంశాన్ని ఒక బొమ్మలాగా మనసులో వేసుకొంటే దేని తరువాత ఏమి రాయాలో బాగా గుర్తు ఉంటుందని,చదివేటప్పుడు జవాబుల్లో ముఖ్యమైన అంశాలను వాటిని ఒక దగ్గర రాసుకోవడం వల్ల రివిజన్ చేసేటప్పుడు చాలా ఉపయోగపడుతుందని,ఏదైన సబ్జెక్ట్ లో సందేహం వస్తే మొదట మీరు ప్రయత్నం చేయండి,అప్పటికి అర్థం కాకపోతే అప్పుడు టీచర్ లను తెలుసుకోవాలనీ.పరీక్షల సమయంలో చదువుకోవాలి కదా అని తిండిని నిద్రని నిర్లక్ష్యం



చేయకూడదు.పరీక్షల సమయంలో కూడా ఆరు గంటలపాటు నిద్ర ఉండేట్టు చూసుకోవాలి.నిద్ర మేల్కొని చదివితే తీరా పరీక్ష సమయం ముందు ఆరోగ్యం మీద ప్రభావం చూపుతుందని,తిండి విషయంలో కూడా తగుజాగ్రత్తలు తీసుకోవాలి. ఇట్టి సమయంలో పిల్లలకు వారి తల్లిదండ్రుల మద్దతు చాలా అవసరం ఎంతో ఉందని తెలిపారు.అలాగే గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్ గ్రామంలో చేస్తున్న కార్యక్రమాలు అభినందనియమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఈగ ప్రశాంత్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముస్కుల నరేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ తాటి సమ్మయ్య,ఆనవేణి సంపత్, పెగ నాగేందర్,గడ్డం శంకర్,పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ క్యాంటిన్ & వెల్ఫేర్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ కోసం స్థలం పరిశీలించిన సీపీ

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతినిరఘు ఫిబ్రవరి 15 న్యూస్ :** పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం వెళ్లే రహదారి ప్రాంతం లో క్యాంటీన్ & వెల్ఫేర్ షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు అధికారుల తో కలిసి స్థలం ను పరిశీలించడం జరిగింది. సీపీ గారి వెంట అడిషనల్ డీసీపీ సి. రాజు. స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఆర్ఐ సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు.....

## అదనపు కలెక్టర్ డి.వేణు..గంజాయి తో పాటు గుడుంబా నివారణకు చర్యలు

## మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి, జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘుఫిబ్రవరి -15 : న్యూస్: జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రోడ్డు భద్రత ప్రమాదాల పై అవగాహన కల్పన, బర్డ్ ఫ్లూ బ్రదర్ అంశాలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించే పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఆబ్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పౌరునికి ఆధార్ నెంబర్ లాగా ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ కేటాయించాలి ...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ తో విద్యార్థుల సర్టిఫికెట్లకు భద్రత

### ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయాలి

### ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతినిరఘు ఫిబ్రవరి 15: న్యూస్: దేశంలో ప్రస్తుత్తి ఆధార్ నెంబర్ ఎంత ముఖ్యమో, ఒక విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ అంతే ముఖ్యమని, జిల్లాలో ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆటోమేటెడ్ పర్మినెంట్ అకౌంట్ రిజిస్ట్రీ (ఏ.పి.ఏ.ఆర్ ) నెంబర్ ద్వారా విద్యార్థులకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు ఆన్ లైన్ లో భద్రపర్చడం జరుగుతుందని, విద్యార్థులకు సంబంధించిన సమగ్ర రికార్డులు ఇందులో అందుబాటులో ఉంటాయని అన్నారు. మన జిల్లాలో విద్యాశాఖ పరిధిలో చిన్న పిల్లల నుంచి ఇంటర్ వరకు ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయాలని, జిల్లాలో ఇప్పటి వరకు 54% విద్యార్థులకు ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయడం జరిగిందని, మరో రెండు మూడు రోజులలో ఈ సంఖ్య 75% చేరేలా అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ కావడం వల్ల వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రమాదాలలో మన సర్టిఫికెట్లు కోల్పోయినప్పుడు ఆన్లైన్ నుంచి మనం తీసుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

హైదరాబాద్: కేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్పు టికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం, జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్గా రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్ ను అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు. వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్పీఎస్ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయోజనాలను కలిపి తాజాగా యూపీఎస్గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతాయి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది.

# అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు....

- రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్
- ఇసుక రీచ్ వద్ద 360 డిగ్రీల కెమెరాల ఏర్పాటు
- ఇందిరమ్మ ఇండ్లకు తీసుకొని ఉచితంగా అందించేలా చర్యలు
- ఇసుక రీచ్ వద్ద అవసరమైన మేర సిసి రోడ్లు నిర్మించాలి
- ఇసుక రీచ్ ల వద్ద డిస్పాచ్ లను పెంచాలి
- ఇసుక రీచ్ లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన మైనింగ్ శాఖ కార్యదర్శి



పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు ఫిబ్రవరి 15: న్యూస్: జిల్లాలో అక్రమ ఇసుక రవాణా నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ అన్నారు. శనివారం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్వాగతించారు. అనంతరం ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి, జిల్లెలపల్లి గ్రామాలలో ఉన్న ఇసుక రీచ్ లను టి.జి.ఎం.డి.సి వైస్ చైర్మన్ బి.ఆర్.వి సుశీల్ కుమార్ లతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనింగ్ శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ, అక్రమ ఇసుక రవాణా నివారణకు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. సామాన్య ప్రజలకు అతి తక్కువ ధరకు ఇసుక అందుబాటులోకి రావాలని, నిర్ణీత ధరకు మాత్రమే ఇసుక అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణా జరిగే వాహనాల ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేసి అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఇసుక రీచ్ వద్ద 400 మీటర్ల మేర సిసి రోడ్లు నిర్మించాలని అధికారులకు సూచించారు. ఇసుక రీచ్ ల వద్ద డిస్పాచ్ సెంటర్ లను పెంచాలని అన్నారు. ఇసుక రీచ్ ల వద్ద 360 డిగ్రీల కెమెరాలు, లైట్స్ ఏర్పాటు చేయాలని, ఇసుక స్టాక్ యార్డుల వద్ద కట్టుదిట్టమైన ఫెన్సింగ్ తో పాటు ఒకే ఎంట్రీ ఎగ్జిట్లను ఏర్పాటు చేయాలని , ఇసుక రవాణా పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదలకు ఇసుకను అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం జిల్లెలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసి, పిల్లలతో ముచ్చటించి వారికి పాఠ్యాంశాలను బోధించారు. తనిఖీలలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ శ్రీనివాస్, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్ కు రైల్వే కానుక వివరిస్తున్న శిశు సంక్షేమ శాఖ ఎఫ్ఆర్ఓ స్వర్ణలత



పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు ఫిబ్రవరి 15 న్యూస్: భారతీయ రైల్వేస్ సీనియర్ సిటిజన్ టికెట్ డిస్కౌంట్ – సీనియర్ సిటిజన్లు గమనించండి, రైలు టికెట్ పై 50% రాయితీ, కొత్త విధానం అందరిని ఆశ్చర్యపరిచింది జనవరి 17, 2025 భారతీయ రైల్వేస్ సీనియర్ సిటిజన్ల కోసం కొత్త విధానాన్ని ప్రకటించింది, ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ కొత్త విధానం ప్రకారం, సీనియర్ సిటిజన్లకు రైలు టికెట్లపై 50% వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ నిర్ణయం వయస్సు మీద పడిన వారికి పెద్ద ఊరటగా మారింది, ముఖ్యంగా టికెట్ ధరల భారంతో ప్రయాణం చేయలేకపోయిన వారికి. ఈ కొత్త విధానం, ఆర్థికంగా సీనియర్ సిటిజన్లకు మేలు చేయడంతో పాటు, తమ కుటుంబ సభ్యులను కలవడానికి మరియు కొత్త ప్రదేశాలను సందర్శించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ వ్యాసంలో, ఈ కొత్త విధానం గురించి పూర్తిగా వివరించబడింది, ఇందులో అర్హత ప్రమాణాలు, రాయితీ పరిమితి, మరియు దీని ప్రయోజనాలను పొందే మార్గాలు ఉన్నాయి. సీనియర్ సిటిజన్ రైలు టికెట్ డిస్కౌంట్: ముఖ్యాంశాలుఈ కొత్త విధానంలో, సీనియర్ సిటిజన్ల నిర్వచనంలో కొన్ని మార్పులు చేయబడ్డాయి. పురుషుల అర్హత వయస్సు 60 సంవత్సరాలు కాగా, మహిళలకు ఇది 58 సంవత్సరాలు. ఈ మార్పు ద్వారా మరింత మందికి ఈ పథకం లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

**వయస్సు నిర్ధారణ కోసం అంగీకరించిన పత్రాలు:**

ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్‌పోర్ట్‌జ, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ కార్డు, పెన్షన్ పాస్‌బుక్‌మీరు టికెట్ బుక్ చేసేటప్పుడు లేదా ప్రయాణ సమయంలో వీటిలో ఏదైనా ఒక పత్రం కలిగి ఉండడం తప్పనిసరి.

**వర్గాల వారీగా డిస్కౌంట్ వివరాలు:**

స్లీపర్ క్లాస్ %-% 50% రాయితీ, %ాజు% 3-టైర్ – 40% రాయితీ
AC 2-టైర్ %-% 35% రాయితీ, AC ఫస్ట్ క్లాస్ %-% 30% రాయితీ
జనరల్ %ు% సెకండ్ సిట్టింగ్ %-% 45% రాయితీ

ఈ రాయితీ అన్ని రకాల రైళ్లకు వర్తిస్తుంది, అందులో మెయిల్/ఎక్స్‌ప్రెస్, రాజధాని, శతాబ్దీ, మరియు ఇతర ప్రత్యేక రైళ్లు కూడా ఉన్నాయి. **టికెట్ బుకింగ్ ప్రక్రియ:** సీనియర్ సిటిజన్లు ఈ రాయితీని రెండు మార్గాలలో పొందవచ్చు:

1. ఆన్లైన్ బుకింగ్: %×=జుజ% అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా
2. రైల్వే టికెట్ కౌంటర్: ఏదైనా రైల్వే స్టేషన్‌లోని టికెట్ కౌంటర్ ద్వారా

**ఆన్లైన్ బుకింగ్ దశలు:**

1. %×=జుజ% వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వండి
2. మీ ప్రయాణ వివరాలు నమోదు చేయండి
3. ప్రయాణికుల వివరాలు నింపే సమయంలో "%ాచటలతీత జ%ఱఔటఐ%" ఎంపికను ఎంచుకోండి
4. మీ వయస్సు మరియు లింగాన్ని నిర్ధారించండి
5. చెల్లింపు చేసి మీ ఈ-టికెట్ పొందండి

సీనియర్ సిటిజన్లకు ఉచిత సదుపాయాలు! ప్రయోజనాలు %ఉ% సదుపాయాలు:

ఆర్థిక ఊరట: 50% వరకు డిస్కౌంట్ వలన ప్రయాణ వ్యయం తగ్గుతుంది.

మెరుగైన వసతులు: డిస్కౌంట్ వలన సీనియర్ సిటిజన్లు మెరుగైన తరగతులలో ప్రయాణించవచ్చు.

**ప్రాధాన్యత కేటాయింపు:** లోవర్ (కింది) బెర్త్ కేటాయింపులో సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యత.

**వీల్చైర్ సదుపాయం:** అవసరమైన స్థితిలో స్టేషన్లలో వీల్చైర్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

వైద్య సహాయం: అత్యవసర పరిస్థితుల్లో రైల్లో వైద్య సహాయం లభిస్తుంది.

**ముఖ్యంగా గమనించాల్సిన విషయాలు:**

రాయితీ పొందేందుకు చెల్లుబాటు అయ్యే వయస్సు ధృవీకరణ పత్రం తప్పనిసరి.

ఈ రాయితీ కేవలం భారతీయ పౌరులకు మాత్రమే వర్తిస్తుంది.

టికెట్ తనిఖీ సమయంలో వయస్సు ధృవీకరణ పత్రాన్ని చూపించాలి.

తత్కాల్ టికెట్లకు ఈ రాయితీ వర్తించదు.

సీనియర్ సిటిజన్‌తో ప్రయాణించే ఇతర ప్రయాణికులకు రాయితీ వర్తించదు.

తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs):

**1. ఈ డిస్కౌంట్ అన్ని రైళ్లకు వర్తిస్తుందా?**

అవును, ఇది దాదాపు అన్ని రైళ్లకు వర్తిస్తుంది. అయితే కొన్ని ప్రత్యేక రైళ్లకు వర్తించకపోవచ్చు.

2. ప్రతి ప్రయాణానికి మళ్లీ అప్లై చేయాలా?

లేదు, IRCTC ప్రొఫైల్‌లో ఒకసారి అప్‌డేట్ చేసుకున్న తరువాత ప్రతి బుకింగ్ సమయంలో ఆటోమేటిక్‌గా రాయితీ పొందవచ్చు.

3. నేను మరొకరి కోసం టికెట్ బుక్ చేయవచ్చా?

అవును, మీరు మరో సీనియర్ సిటిజన్ కోసం టికెట్ బుక్ చేయవచ్చు. కానీ వారి వద్ద చెల్లుబాటు అయ్యే వయస్సు ధృవీకరణ పత్రం ఉండాలి.

4. రాయితీ ఉన్న టికెట్లకు రిఫండ్ పరిమితులు ఏమైనా ఉన్నాయా?

లేదు, రాయితీ టికెట్ల రిఫండ్ నిబంధనలు సాధారణ టికెట్లతో సమానమే.

5. విదేశీ సీనియర్ సిటిజన్లకు ఈ రాయితీ వర్తిస్తుందా?

లేదు, ఇది కేవలం భారతీయ పౌరులకు మాత్రమే వర్తిస్తుంది.

**భవిష్యత్ అంచనాలు:**

ఈ కొత్త విధానం విజయవంతంగా అమలు అయిన తరువాత, భవిష్యత్తులో మరింత మెరుగుదల అవకాశం ఉంది:

డిజిటల్ ఐడెంటిఫికేషన్: ఆధార్ అనుసంధానమైన డిజిటల్ ఐడెంటిటీ ద్వారా ప్రక్రియ మరింత సులభం అవుతుంది.

స్మార్ట్ కార్డ్: సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక స్మార్ట్ కార్డులు, ప్రయాణ ప్రయోజనాలను ఏకీకృతం చేయడానికి.

మొబైల్ యాప్: సీనియర్ సిటిజన్ల ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతం చేసే ప్రత్యేక మొబైల్ యాప్.

అంతర్జాతీయ సహకారం: భవిష్యత్తులో, ఈ రాయితీ అంతర్జాతీయ ప్రయాణాలకు కూడా వర్తించవచ్చు.



# హడలెత్తిస్తున్న ఇంటి అద్దె!.. నెలకు ఇన్ని లక్షలా..

భారతదేశంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ బాగా పుంజుకుంటోంది. ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో భూములు, అపార్ట్‌మెంట్ల ధరలు భారీగా ఉన్నాయి. అపార్ట్‌మెంట్స్ అద్దెలు కూడా ఈ నగరాల్లో అమాంతం పెరిగిపోతున్నాయి. ఇటీవల దీనికి సంబంధించిన ఒక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. జైపూర్‌కు చెందిన ఉత్కర్ష్ గుప్తా.. తన ఎక్స్ ఖాతాలో కొన్ని ఫోటోలను షేర్ చేస్తూ ముంబైలో మాత్రమే ఇలాంటివి సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఇందులో 2 బీహెచ్‌కే హౌస్ అద్దె నెలకు రూ.1.35 లక్షలు. దీనికోసం రూ.400000 డిపాజిట్ చేయాలి అని ఉండటం చూడవచ్చు. ఇక్కడ గమనించదగ్గ మరో విషయం ఏమిటంటే.. వాషింగ్ మెషీన్ టాయిలెట్ గదిలోనే ఉండటం చూడవచ్చు. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. పలువురు నెటిజన్లు తమదైన రీతిలో కామెంట్స్ చేస్తున్నారు. ఒకరు ఇది బ్రిలియంట్ ఐడియా అని చెబుతుంటే.. మరొకరు ఇది బాత్‌రూమేనా అని అంటున్నారు. మరికొందరు దాని అద్దె కూడా చాలా ఎక్కువని చెబుతున్నారు. మొత్తానికి దీన్ని చూస్తే ముంబైలో అద్దెలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

## హ్యుండై ఎగుమతులు 37 లక్షల యూనిట్లు

### అతిపెద్ద దిగుమతిదారుగా ఆఫ్రికా

### 10 మోడల్ వేరియంట్లదే హవా




వాహన తయారీ సంస్థ హ్యుండై మోటార్ ఇండియా 37 లక్షల యూనిట్ల ప్యాసింజర్ వాహనాలను భారత్ నుంచి ఎగుమతి చేసి సరికొత్త మైలురాయిని అధిగమించింది. దేశం నుంచి 1999లో కంపెనీ ఎగుమతులు ప్రారంభం అయ్యాయి. ప్రస్తుతం 60 దేశాలకు వివిధ మోడళ్ల కార్లను సరఫరా చేస్తోంది. 2024లో సంస్థకు సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, మెక్సికో, చిలీ, పెరూ అతిపెద్ద ఎగుమతి మార్కెట్లుగా అవతరించాయి. గత ఏడాది హ్యుండై 1,58,686 యూనిట్లు ఎగుమతి చేసి భారత్‌లో ప్యాసింజర్ వెహికిల్స్‌కు అతిపెద్ద ఎగుమతిదారుగా నిలిచింది. ఇక మన దేశం నుంచి హ్యుండై కార్లకు అతిపెద్ద దిగుమతిదారుగా ఆఫ్రికా తొలి స్థానంలో ఉంది. ఇప్పటి వరకు మొత్తం 10 లక్షలకుపైగా వాహనాలను ఆఫ్రికా అందుకుంది.

తొలి స్థానంలో ఐ10..

గడిచిన 25 ఏళ్లలో భారత్ నుంచి 150కిపైగా దేశాలకు వాహనాలను సరఫరా చేసినట్టు హ్యుండై తెలిపింది. తమిళనాడులో కంపెనీకి తయారీ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఎగుమతుల్లో ఐ10 మోడల్ ఫ్యామిలీ 15 లక్షల యూనిట్లను దాటి టాప్%-%1లో నిలిచింది. వెర్నా సిరీస్‌లో 5,00,000 యూనిట్లు నమోదయ్యాయి. దక్షిణ కొరియా వెలుపల హ్యుండై అతిపెద్ద ఎగుమతి కేంద్రంగా భారత్‌ను నిలపాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని హ్యుండై మోటార్ ఇండియా ఎండీ ఉన్సూ కిమ్ వెల్లడించారు. ఇటీవల దక్షిణాఫ్రికాకు ఎక్స్‌టర్ మోడల్‌ను ఎగుమతి చేయడం ప్రారంభించామని, అక్కడి మార్కెట్లో భారత్‌లో తయారు చేసిన ఎనిమిదవ వాహనంగా ఈ మోడల్ గుర్తింపు పొందిందని చెప్పారు.



# ఆఫీస్ స్పేస్ మార్కెట్లో హైదరాబాద్ జోరు

న్యూఢిల్లీ: కార్యాలయ వసతులకు (ఆఫీస్ స్పేస్) డిమాండ్ బలంగా కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా ఆరు ప్రముఖ పట్టణాల్లో జూలై%-%సెప్టెంబర్ మధ్య 17.3 మిలియన్ చదరపు అడుగుల (ఎస్ఎఫ్‌టీ) స్థూల లీజింగ్ నమోదైంది. క్రితం ఏడాది ఇదే కాలంలో లీజింగ్ పరిమాణం 13.2 మిలియన్ ఎస్ఎఫ్‌టీ కంటే 31 శాతం పెరిగినట్టు కొలియర్స్ ఇండియా విడుదల చేసిన డేటా స్పష్టం చేసింది. బెంగళూరు, హైదరాబాద్ మార్కెట్లలోనే సగం మేర లీజింగ్ నమోదు కావడం గమనార్హం.

**పట్టణాల వారీగా లీజింగ్**

- హైదరాబాద్ మార్కెట్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ సెప్టెంబర్ క్వార్టర్‌లో 16 శాతం పెరిగి రూ.2.9 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో స్థూల లీజింగ్ 2.5 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది.
- బెంగళూరులో 6.3 మిలియన్ ఎస్ఎఫ్‌టీ లీజింగ్ జరిగింది. ఒక త్రైమాసికం వారీగా అత్యధిక లీజింగ్ ఇదే కావడం గమనించొచ్చు. క్రితం ఏడాది ఇదే కాలంలో లీజింగ్ 3.4 మిలియన్ ఎస్ఎఫ్‌టీతో పోల్చితే 85 శాతం పెరిగింది.
- పుణెలో స్థూల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 2.6 మిలియన్ ఎ స్ఎఫ్‌టీగా ఉంది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఒ క మిలియన్ ఎస్ఎఫ్‌టీ లీజింగ్ నమోదైంది.
- ముంబైలో 1.7 మిలియన్, చెన్నైలో 1.4 మిలియన్ ఎస్ఎఫ్‌టీ చొప్పున స్థూల లీజింగ్ జరిగింది.
- ఢిల్లీ ఎన్‌సీఆర్ మార్కెట్లో ఆఫీస్ లీజింగ్ క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 25%పెరిగి 2.4 మిలి యన్ ఎస్ఎఫ్‌టీకి చేరుకుంది. స్థూల లీజింగ్‌లో రెన్యువల్స్, ఆసక్తి వ్యక్తీకరణ లావాదేవీలను కలపలేదు.

**టెక్నాలజీ రంగం నుంచి డిమాండ్**

- జూలై %-%సెప్టెంబర్ కాలంలో నమోదైన స్థూల లీజింగ్‌లో 25 శాతం మేర టెక్నాలజీ రంగం నుంచే ఉన్నట్టు కొలియర్స్ ఇండియా డేటా తెలియజేసింది. ఆ తర్వాత బీఎఫ్ఎస్ఐ కంపెనీలు, ఫ్లెక్స్ స్పేస్ ఆపరేటర్ల నుంచి లీజ్ ఒప్పందాలు అధికంగా జరిగాయి. "గడిచిన 2%-%3 ఏళ్లలో వివిధ రంగాలు, విభిన్న మార్కెట్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది. లీజింగ్ మార్కెట్ ఏటేటా కొత్త గరిష్టాలకు చేరుకుంటోంది. 2024లోనూ అధిక డిమాండ్, సరఫరా కనిపిస్తోంది"అని కొలియర్స్ ఇండియా ఆఫీస్ సర్వీసెస్ ఎండీ అర్పితా మల్హోత్రా తెలిపారు.
- హైదరాబాద్, బెంగళూరు, ముంబై మార్కెట్లలో ఈ ఏడాది మొదటి మూడు త్రైమాసికాల్లో (జనవరి%-%సెప్టెంబర్) ఆఫీస్ స్పేస్ డిమాండ్ 2023 మొత్తం డిమాండ్‌ను అధిగమించినట్టు చెప్పారు. సెప్టెంబర్ క్వార్టర్‌లో లీజు లావాదేవీల్లో రూ.లక్ష ఎస్ఎఫ్‌టీకి మించినవే 65 శాతంగా ఉన్నట్టు తెలిపారు.

# కియా ఈవీ9.. ధర రూ.1.3 కోట్లు




న్యూఢిల్లీ, అక్టోబర్ 3: దక్షిణ కొరియాకు చెందిన ఆటోమొబైల్ సంస్థ కియా..దేశీయ మార్కెట్‌కు మరో ఈవీని పరిచయం చేసింది. ఈవీ 9 పేరుతో విడుదల చేసిన ఈ కారు ధర రూ.1.3 కోట్లుగా నిర్ణయించింది. ఇప్పటికే సంస్థ రూ.61 లక్షల విలువైన ఈవీ 6ని విక్రయిస్తున్న విషయం తెలిసిందే. విదేశాల నుంచి దిగుమతి చేసుకొని ఇక్కడ తయారు చేస్తున్నవి ఈ రెండు మాడళ్లు. దీంతోపాటు రూ.63.9 లక్షల ధర కలిగిన కార్నివాల్ లిమౌసైన్ మాడల్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కియా ఇండియా ఎండీ, సీఈవో గ్వాంగూలీ మాట్లాడుతూ%ౌ%వచ్చే ఏడాది మాస్ సెగ్మెంట్‌లో తొలి ఈవీ కారును విడుదల చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 2030 నాటికి వార్షిక విక్రయాలు 4 లక్షల యూనిట్లు లక్ష్యంగా పెట్టుకున్న సంస్థ ఇందుకోసం మాస్ సెగ్మెంట్‌లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని చూస్తున్నట్లు తెలిపారు.

# జీపే ద్వారా 'బంగారు' రుణాలు

### ముత్తూట్ ఫైనాన్స్‌తో ఒప్పందం

### ప్రాంతీయ భాషలలో జెమినీ ఏఐ

### గూగుల్ ఇండియా సదస్సులో వెల్లడి

న్యూఢిల్లీ: దేశీయంగా కార్యకలాపాలను మరింత విస్తరించనున్నట్లు గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం గూగుల్ తాజాగా పేర్కొంది. దీనిలో భాగంగా మొబైల్ చెల్లింపుల ప్లాట్‌ఫామ్ జీపే బంగారు ఆభరణాలపై రుణాలు అందించనున్నట్లు పేర్కొంది. ఇందుకు ముత్తూట్ ఫైనాన్స్‌తో చేతులు కలిపినట్లు వెల్లడించింది. అంతేకాకుండా ఏఐ అసిస్టెంట్ జెమినీ లైవ్‌ను హిందీ భాషలో ప్రారంభించినట్లు తెలియజేసింది. తదుపరి దశలో మరో 8 ప్రాంతీయ భాషలలో జెమినీ సేవలు లభ్యంకానున్నట్లు వెల్లడించింది. గూగుల్ ఫర్ ఇండియా 10వ సదస్సులో ఇంకా పలు విషయాలను తెలియజేసింది. వీటి ప్రకారం దేశవ్యాప్తంగా ప్రజలు చౌక వడ్డీ రేట్లలో గోల్డ్ లోన్ సౌకర్యాన్ని వినియోగించుకొవచ్చు. ఇందుకు రుణగ్రహీతలకు సౌకర్యవంతమైన అవకాశాలను కల్పిస్తోంది. మరోపక్క రుణదాతలకు సెక్యూరిటీని అందిస్తోంది. కాగా.. ప్రపంచ పసిడిలో ఇండియా వాటా 11 శాతమని గూగుల్ ఇండియా ఎండీ రోమ దత్త చోబే తెలియజేశారు. ఏఐ అసిస్టెంట్ జెమినీ లైవ్ యూజర్లలో 40శాతానికిపైగా వాయిస్ ద్వారానే సేవలను వినియోగించుకుంటున్నట్లు గూగుల్ ఇండియా ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ సీనియర్ డైరెక్టర్ హేమ బూదరాజు పేర్కొన్నారు. ప్రస్తుతం హిందీ భాషలో జెమినీ లైవ్‌ను ఆవిష్కరించినట్లు తెలియజేశారు.

# హైదరాబాద్‌లో ఇళ్ల అమ్మకాలకు ఏమైంది?

న్యూఢిల్లీ: హైదరాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా ఏడు ప్రముఖ పట్టణాల్లో ఇళ్ల అమ్మకాలు జూలై%-%సెప్టెంబర్ మధ్య కాలంలో 11 శాతం మేర క్షీణించాయి. మొత్తం 1.07 లక్షల యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో విక్రయాలు 1,20,290 యూనిట్లుగా ఉన్నాయి. ఈ వివరాలను రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ అనరాక్ ఓ నివేదిక రూపంలో విడుదల చేసింది.

కొత్త ఆవిష్కరణలు తక్కువగా ఉండడం, అదే సమయంలో ఇళ్ల ధరలు సగటున 23 శాతం పెరగడం అమ్మకాల క్షీణతకు కారణాలుగా పేర్కొంది. ముఖ్యంగా హైదరాబాద్ మార్కెట్లో అమ్మకాలు ఏకంగా 22 శాతం తగ్గి 12,735 యూనిట్లుగా ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో 16,375 యూనిట్లు అమ్ముడుపోవడం గమనార్హం.

**పట్టణాల వారీగా..**

- పుణెలో క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చితే 17 శాతం తక్కువగా 19,050 యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి.
- ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అమ్మకాలు 15,570 యూనిట్లుగా ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో విక్రయాల కంటే 2% తక్కువ.
- బెంగళూరులో ఇళ్ల విక్రయాలు 8 శాతం క్షీణించి 15,025 యూనిట్లుగా ఉన్నాయి.
- కోల్‌కతా పట్టణంలో 25 తక్కువగా 3,980 యూనిట్ల విక్రయాలు జరిగాయి.
- చెన్నైలో 4,510 యూనిట్ల ఇళ్లు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో విక్రయాలు 4,945 యూనిట్ల కంటే 9% తగ్గాయి.
- హైదరాబాద్‌లో ధరల పెరుగుదల అధికం
- ఏడు ప్రముఖ పట్టణాల్లో హైదరాబాద్‌లోనే ఇళ్ల ధరల పెరుగుదల అధికంగా 32 శాతం మేర నమోదైంది. "నిర్మాణంలోకి వినియోగించే ఉత్పత్తుల ధరలు పెరగడం, అమ్మకాల్లోనూ గణనీయమైన వృద్ధితో.. ఏడు ప్రధాన పట్టణాల్లో ఇళ్ల ధరలు మొత్తం మీద 23 శాతం మేర పెరిగాయి. చదరపు అడుగు ధర రూ.6,800 నుంచి రూ.8,390కు పెరిగింది"అని అనరాక్ నివేదిక తెలిపింది.
- పండుగల కాలంలో డిమాండ్

"అన్ని ప్రముఖ పట్టణాల్లోనూ ఇళ్ల అమ్మకాలు క్షీణించాయి. టాప్%-%7 పట్టణాల్లో నూతన ఇళ్ల యూనిట్ల సరఫరా జూలై%-%సెప్టెంబర్ మధ్య 19 శాతం తగ్గి 93,750 యూనిట్లుగానే ఉంది. క్రితం ఏడాది ఇదే కాలంలో 1,16,220 కొత్త యూనిట్ల సరఫరా నమోదైంది. ఆవిష్కరణల కంటే విక్రయాలు ఎక్కువగా ఉండడం..



డిమాండ్%-%సరఫరా సమీకరణం బలంగా ఉండడాన్ని సూచిస్తోంది"అని అనరాక్ చైర్మన్ అనుజ్‌పురి తెలిపారు. అధిక ధరలకు తోడు, వర్షాకాలం కావడం విక్రయాలు తగ్గడం వెనుక ఉన్న అంశాలుగా పేర్కొన్నారు.

## దేశంలో నెంబర్‌వన్‌గా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం

**: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**అమరావతి, (క్రైమ్ మిర్రర్):** దేశంలోనే పరిశుభ్రతలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు "స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్" నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరగాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మన ఇళ్లు, ఇంటి పరిసరాలు, ఊరు పరిశుభ్రంగా ఉంటే దేశం శుభ్రంగా ఉంటుందని తెలిపారు. అధికారులు, కూటమి పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీసిందని అన్నారు. గడిచిన ఐదేళ్లుగా అభివృద్ధి నిలిచిపోయిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బలహీనవర్గాల బాలికల గురుకుల పాఠశాలలను 60 మంది పిల్లలతో ప్రారంభించినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. ఎక్కడా లేని సౌకర్యాలు ఈ పాఠశాలల్లో కల్పించామని చెప్పారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీని మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మంజూరైన రెండింటిలో ఒకటి ఆత్మకూరుకు వచ్చిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.29కోట్లు నిధులు మంజూరు చేశాయని ప్రకటించారు. ఆత్మకూరులో వందపడకల ఆస్పత్రిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి మంత్రి సత్యకుమార్ అంగీకరించారని అన్నారు. రెండు జాతీయ రహదారులను కలిపే ఆత్మకూరు - సోమశిల రోడ్డు, నెల్లూరుపాళెం - వింజమూరు, సంగం - కలిగిరి రోడ్లని అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రూ.25కోట్లతో ప్రతి పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. రూ.85కోట్లతో విద్యుత్తు సరఫరాకు అవసరమైన పనులు జరుగుతున్నాయని తెలిపారు.

## లవ్‌జిహాదీకి అడ్డుకట్టకు కఠిన చర్యలు

### మతమార్పిడులను అడ్డుకునేందుకు చట్టం

### ఏడుగురితో కమిటీ వేసిన మహా సర్కార్

**ముంబయి,(క్రైమ్ మిర్రర్):** 'లవ్ జిహాద్'ను అడ్డుకునేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దీనిని అడ్డుకునే క్రమంలో ఓ చట్టం తీసుకొచ్చే ఆలోచన చేస్తోంది. ప్రేమపేరుతో మత మార్పిడులకు పాల్పడుతున్న ఘటనలను అడ్డుకోవడానికి ఏడుగురు సభ్యులతో ఓ కమిటీని వేసింది. మహారాష్ట్ర డీజీపీ సంజయ్ వర్మ ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు. బలవంతపు మత మార్పిడుల కు సంబంధించి వేర్వేరు రాష్టాల్లో( అమల్లో ఉన్న చట్టాలు, ఈ తరహా ఘటనలను అడ్డుకొనేందుకు న్యాయపరంగా ఉన్న అవకాశాలను ఈ కమిటీ ప్రభుత్వానికి తెలియజేయనుంది. మహారాష్ట్రకు చెందిన శ్రద్ధా వాకర్‌ను ఆమె ప్రియుడు అఫ్తాబ్ పూనావాలా 2022లో ముక్కలుగా చేసి అంతమొందించాడు. దీంతో అప్పట్లో లవ్ జిహాద్ అంశం తెరపైకి వచ్చింది. హిందూ అమ్మాయిల్ని ప్రేమ పేరుతో వివాహం చేసుకుని మత మార్పిడులకు పాల్పడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో దీనిపై తీవ్రంగా చర్చ జరిగింది. ఈ అంశంపై తాజాగా అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. అయితే, ఈ కమిటీ వేయడాన్ని విపక్షాలు తప్పుబట్టాయి. రాష్ట్రంలోని సమస్యలపై దృష్టి సారించాలని ఎన్సీపీ (శరద్ పవార్) నేత సుప్రియా సూలే ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ప్రేమ, పెళ్లి అనేవి వ్యక్తిగత వ్యవహారాలని పేర్కొన్నారు. ముస్లింలను వేధించడం, మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టడంపైనే ప్రభుత్వం దృష్టి సారించిందంటూ సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబు ఆజ్మీ పేర్కొన్నారు. 'లవ్ జిహాద్' అనేది ఓ అపోహ మాత్రమేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే హుస్సేన్ దల్వాయి అన్నారు. దేశంలో ఎవరు ఏ మతాన్నైనా స్వీకరించే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పిస్తోందని గుర్తు చేశారు.

## ఆర్టీఐ పేరుతో బ్లాక్‌మెయిల్

**ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**కర్నూలు,(క్రైమ్ మిర్రర్):** కర్నూలు జిల్లా ఆదోనిలో బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు పట్టణంలోని మధు ప్రైవేటు ఆసుపత్రి నిర్వాహకుడు గుర్రెడ్డిని బెదిరించారు. ఆదోని ఒకటో పట్టణ సీఐ శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదోని మండలం బసాపురం గ్రామానికి చెందిన రఘునాథ్, ఆడివేష్.. ఆసుపత్రిలో వైద్యసేవలపై ఆర్టీఐ పిటిషన్లు వేస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. రూ.50లక్షలు డిమాండ్ చేయడంతో ఆసుపత్రి యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. నోటీసులు ఇవ్వడానికి వెళ్లిన పోలీసులపై కూడా నిందితులు దాడికి యత్నించారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని సీఐ శ్రీరామ్ తెలిపారు.

## తూళ్ళూరులో బసవతారకం ఆస్పత్రి ఏర్పాటు: బాలకృష్ణ

హైదరాబాద్,ఫిబ్రవరి15(ఆర్‌ఎన్‌ఎ): బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని మరింత విస్తరించనున్నామని ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు. హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆస్పత్రిలో ఆంకాలజీ యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. ఇవాళ పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసీయూను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటారని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని బాలకృష్ణ తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల గుర్తింపునకు కృషి

**పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు**

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో ఉన్న 1,20,000 మంది ప్రైవేట్ టీచర్లకు గుర్తింపు ఇచ్చేందుకు, వారి సమస్యల పైన కృషి చేస్తామని, కృష్ణ గుంటూరు ఉమ్మడి జిల్లాల పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు అన్నారు. శనివారం ఎం.టి.ఎం.సి పరిధిలోని కుంచనపల్లి అరవింద హైస్కూల్, అరవింద సీబీఎస్సీ స్కూలులో టీచర్స్ ను, యుటిఎఫ్, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఆయన ఓట్లను అభ్యర్థిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ 2007 వరకు లెక్చరర్ గా పనిచేసిన తను గత 14 సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా శాసనమండలిలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల, అంగనవాడీలు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సమస్యల పైనే కాక, స్థానికంగా అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన ప్రజల గొంతు కై పనిచేశానన్నారు. సాధారణ ఎన్నికల కంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో సుమారు 25 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో తాను పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. ఈనెల 27వ తేదీన జరుగు ఈ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని ఆయన పట్టభద్రులను అభ్యర్థించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం. రామారావు, యుటిఎఫ్ నాయకులు ఆంజనేయులు, డి మాలకొండయ్య, సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి ప్లలె కృష్ణ, రైతు సంఘం మండల నాయకులు డోకిపర్తి రాజేంద్ర బాబు, కెవిపిఎస్ నాయకులు నాగ పోగు విజయరాజు, బుర్ర రాజు, సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు దొంతి రెడ్డి విజయభాస్కర రెడ్డి, ప్లలె భార్గవ్, జంగం రత్తయ్య, అరవింద స్కూల్ కరస్పాండెంట్ బి ఇంద్రాణి, చాగంటి అరవింద్, అరవింద స్కూల్స్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తి లేదు

### గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

### రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు

### నెల్లూరు పర్యటనలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



**నెల్లూరు,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఆయన చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా సహా ఇతర నేరాలకు పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కందుకూరు మండలం దూబగుంటలో 'స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్' కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానికులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు అందరూ శ్రమించాలి. ఏపీని స్వచ్ఛాంధ్ర చేయాలని సంకల్పించాం. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలి. స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. ఆడబిడ్డల జోలికి వచ్చిన వారిని వదిలేది లేదు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించం. గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం. గత ప్రభుత్వంలో చెత్తపైనా పన్ను వేసి ప్రజలను వేధించారు. ప్రస్తుతం చెత్తను పునర్వినియోగం చేసేందుకు యోచిస్తున్నాం. చెత్త నుంచి

సంపద సృష్టికి ప్రయత్నిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను వైసీపీ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చింది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. ఏపీలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్ల పెన్షన్లు ఇస్తున్నాం. గత ఐదేళ్లుగా రోడ్లపై ట్టటెడు మట్టి కూడా వైసీపీ సర్కార్ వేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలన్నీ పూడ్చి వేశాం. కేవలం 8 నెలల్లోనే ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. దీపం పథకం కింద మహిళలకు ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ప్రజల కోసం ఇంకా ఎంతో చేయాలని ఉంది. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదనే.. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సెల్‌ఫోన్ ద్వారానే సేవలు పొందేలా ఏర్పాట్లు చేశాం. ఒక్క మెసేజ్ పెడితే చాలు సర్టిఫికెట్ వచ్చేస్తుంది. యువత ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. ఎన్టీఆర్ హయాంలో మండల వ్యవస్థలు తీసుకువస్తే.. ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన మేము తీసుకొచ్చామని' చెప్పారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు.'పట్టణాల్లో 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. అక్టోబరు 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించాం. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒకరోజు కేటాయించాలి. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు. చెత్తను పునర్వినియోగం చేసి.. సంపద సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నాం. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది.

## ఆశావర్కర్లను తొలగించబోం

### ఉద్యోగభద్రత కల్పించాలన్న వర్కర్లు

### మంత్రి లోకేశ్‌కు విన్నవించిన ఆశాలు



**విశాఖపట్నం,(క్రైమ్ మిర్రర్):** ఎయిర్ పోర్టులో మంత్రి నారా లోకేష్ ని ఆశ వర్కర్లు కలిశారు. ఈ సందర్భంగా, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలఅంటూ మంత్రికి వినతి పత్రం అందించారు. మూడు సంవత్సరాల కాలం పరిమితిని రద్దు చేయాలి.. ఉద్యోగ భద్రత కల్పించాలన అన్నారు. వేతనాలు వ్యక్తిగత అకౌంట్లో వేయాలి అని ఆశా వర్కర్లు కోరారు. నారా లోకేష్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించి ఆశా వర్కర్లను మేము తీసేయం మీరు కొనసాగుతారని హామీ ఇచ్చారు. ఇక, టీడీపీ కార్పొరేటర్లు మమ్మల్ని తొలగించమని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు అంటూ ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే, గత వైసీపీ ప్రభుత్వంలో కండువా వేసుకుని పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నామంటే పీడీ బాపూనాయుడు ఒత్తిడి కారణంగా అని ఆశా వర్కర్లు తెలిపారు. మొత్తం యూసీడీని వైసీపీ పార్టీ యంత్రంగంగా మార్చారు అని వారు పేర్కొన్నారు. అలాగే, మమ్మల్ని రాజకీయాల్లోకి కూడా లాగొద్దు.. ప్రభుత్వ ఉద్యోగులుగా కొనసాగించండి అని వేడుకున్నారు. ఇదిలావుంటే ఎస్సీ యువకుడిని కిడ్నాప్ చేసినందుకే వల్లభనేని వంశీ జైలుకెళ్లారని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ కేసులో అన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్న ఆయన.. చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. తప్పు చేసిన వైకాపా నేతలు, అధికారులను చట్టపరంగా శిక్షిస్తామని యువగళంలో రెడ్ బుక్ చూపించి చెప్పామన్నారు. తెలుగుదేశం నాయకుల్ని గత ఐదేళ్లలో చట్టాలు ఉల్లంఘించి ఇబ్బందిపెట్టిన వారిపట్ల రెడ్ బుక్ అమలవుతుందని తెలిపారు. 2019-24 మధ్య సాగిన అరాచకపాలన ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతుంటే అడుగడుగునా ఇబ్బందులు పెట్టి.. చంద్రబాబు బయటకు రాకుండా ఇంటి గేటుకు తాళ్లు కూడా కట్టారని గుర్తు చేశారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ప్రభుత్వ అక్రమాలను నిలదీస్తే.. అక్రమ కేసులు పెట్టడం, పార్టీ కార్యాలయాలపై దాడులు చేశారని నారా లోకేశ్ దుయ్యబట్టారు.

## హైదరాబాద్‌లోని వంశీ నివాసాల్లో సోదాలు

**రాయదుర్గం పోలీసుల సహకారంతో తనిఖీలు**

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** వైసీపీ నేత వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని వంశీ నివాసంలో మరోసారి ఏపీ పోలీసులు సోదాలు నిర్వహించారు. రాయదుర్గం పోలీసుల సహకారంతో వంశీ ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు పోలీసులు. వంశీ ఇంట్లో ఓ ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఎస్ఐ, కానిస్టేబుల్ సోదాల్లో పాల్గొన్నారు. వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. వంశీ మొబైల్‌లో కీలక ఆధారాలు ఉన్నాయని కాప్స్ భావిస్తున్నారు. వల్లభనేని ఇంట్లో సీసీటీవీ ఫుటేజీని ఓ బృందం సేకరించింది. వంశీ కేసు కోసం ఏపీ సీఐడీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. వంశీ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి వంశీ ఫోనులో కీలక ఆధారాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు. వంశీని అరెస్ట్ చేసే సమయంలో ఆయన ఫోన్ మిస్సైంది. దీంతో వంశీ మొబైల్ కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. దీని కోసం హైదరాబాద్‌కు రెండు దర్యాప్తు బృందాలు చేరుకున్నాయి. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో 94 మంది నిందితులుగా ఉండగా ఇప్పటి వరకు ఏపీ సీఐడీ 40 మందిని అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఏ71గా వంశీ ఉన్నారు. మిగిలిన నిందితుల కోసం ప్రత్యేక టీం గాలిస్తోంది. అయితే వంశీని అరెస్ట్ చేసే సమయంలో పోలీసుల కళ్లు గప్పి 40 నిమిషాల పాటు వంశీ హైడ్రామా ఆడారు. అదే సమయంలో వంశీ ఫోన్ కనపడకుండా పోయింది. నిన్న కూడా ఏపీ సీఐడీ పోలీసులు వంశీకి ఇంటికి వచ్చారు. ఏపీ సీఐడీ పోలీసులు, రాయదుర్గం పోలీసులు సంయుక్తంగా వంశీ నివాసంలో సోదాలు చేశారు. వంశీ భార్య అందుబాటులో ఉండటంతో ఇంట్లో కొన్ని డాక్యుమెంట్లను పోలీసులు సేకరించారు. అలాగే వంశీ నివాసం వద్ద ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా సేకరించారు.

## తుదిదశకు చేరుకున్న మహాకుంభమేళా

**రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రాక**

**కుంభమేళాను మరి కొన్నిరోజులు పొడిగించాలన్న అఖిలేశ్**

**ప్రయాగ్‌రాజ్,(క్రైమ్ మిర్రర్):** మహాకుంభమేళా తుదిదశకు చేరుకుంటోంది. రోజురోజుకూ భక్తులు భారీగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇప్పటికే 50 కోట్లమందికి పైగా గంగానదిలో పుణ్యస్నాన మాచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. మరో పదిరోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడి మాత్రం తగ్గడం లేదు. ప్రయాగ్ రాజ్ వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసి పోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో 350 కి.మీ. మేర వాహనాలు బారులు తీరిన విషయం తెలిసిందే. జనాలు భారీగా రావడంతో ప్రయాగ్‌రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్‌ను మూసివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు. గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలని యాదవ్ సూచించారు. ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. భక్తుల సంఖ్య 50 కోట్లు దాటడంపై స్పందించిన యూపీ ప్రభుత్వం.. భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభాను ఈ సంఖ్య దాటేసిందని పేర్కొంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 ఆదివారం 16-2-2025

# ట్రినిటీ లో ఘనంగా వార్షిక స్పోర్ట్స్ మీట్

### ముఖ్య అతిథిగా ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి, బాల మేధావి: నైనా జైస్వాల్

### మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ..మండల విద్యాధికారి గురువారావు

### విద్యాసంస్థల చైర్మన్ కె వి బి కృష్ణారావు, డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల







**చౌటుప్పల్ ఫిబ్రవరి 15, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మండల కేంద్రంలోని ట్రినిటీ హై స్కూల్ లో వార్షిక క్రీడా సమావేశాన్ని డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో శనివారం స్పోర్ట్స్ మీట్ ను అట్టహాసంగా ప్రారంభించారు.ట్రినిటీ హై స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్ - 2025 ను ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి, బాల మేధావి నైనా జైస్వాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ట్రినిటీ హై స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల ప్రతిభాపాటవాలు వెలుగులోకి రావడానికి స్పోర్ట్స్ మీట్ లు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. క్రీడలతో మనకు మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు నేర్చుకోవాలన్నారు. అనంతరం మాజీ మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ.. ట్రినిటీ పాఠశాలల విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారన్నారు. గెలుపు ఓటములు ప్రధానం కాదని, తాము ఎంతవరకు రాణించామన్నది ముఖ్యమన్నారు. ఈసారి రన్నర్స్ వచ్చే ఏడాది నిర్వహించే పోటీల్లో విన్నర్స్ కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈవెంట్స్‌లో అత్యంత ప్రతిభను కనబరచిన విజేతలను ఆయన అభినందించారు. అనంతరం ఈవెంట్స్‌లో విజేతలైన బాల బాలికలకు పతకాలతో పాటు మెమోంటోలను అందజేశారు.

అనంతరం మండల విద్యాధికారి గురువారావు పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థులు క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని క్రీడల వలన మానసిక, శారీరక ఆరోగ్యం లభిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో మంచి ఫలితాలను సాధించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాల కు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. స్పోర్ట్స్ మీట్ నిర్వాహకులను, క్రీడలలో ఉత్సాహంగా పాల్గొంటున్న విద్యార్థులను ఆయన అభినందించారు. అనంతరం ట్రినిటీ హై స్కూల్ డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ... వార్షిక క్రీడా సమావేశం ప్రధాన వేదికగా మారడంతో మైదానం ఉత్సాహం, శక్తితో నిండిపోయిందని అన్నారు. అథ్లెటిసిజం, క్రీడా స్ఫూర్తి స్నేహానికి అద్భుతమైన ప్రదర్శనలలో, అన్ని తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ట్రినిటీ హై స్కూల్ వార్షిక క్రీడా సమావేశం అద్భుతమైన విజయాన్ని సాధించిందని, ఇది విద్యార్థులలో సమగ్ర అభివృద్ధి , క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో పాఠశాల నిబద్ధతకు నిదర్శనమని, ఇది అందరికి గుర్తుండిపోయే ఉత్కంఠభరితమైన, విజయాలు, జ్ఞాపకాలతో నిండిన రోజు అని అన్నారు. విద్యార్థులు రెండు నెలల పాటు తీవ్రమైన, కఠినమైన శిక్షణ, సాధన ద్వారా అద్భుతమైన, రంగురంగుల కసరత్తులు, మార్చ్ పాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ట్రినిటీ విద్యాసంస్థలలో విద్యార్థులలో క్రీడా అవగాహన పెంచే లక్ష్యంతో ఈ రోజు వివిధ రకాల వినోదభరితమైన క్రీడా కార్యకలాపాలతో వార్షిక స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మండల విద్యాధికారి ఈ గురువారావు, ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి, బాల మేధావి నైనా జైస్వాల్, మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షులు వెన్ రెడ్డి సంధ్య, ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కె వి బి కృష్ణారావు, డైరెక్టర్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





## వివాహ వేడుకలో మందకృష్ణ మాదిగ

ఘనంగా రాంచందర్ రత్నం కూతురు వివాహ మహోత్సవం -నవ దంపతులను ఆశీర్వదించిన చేవెళ్ల ఎంపీ,భీమ్ భరత్,కే.ఎస్ రత్నం... చేవెళ్ల(క్రైమ్ మిర్రర్):మొయినాబాద్ మండలం మోత్కుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ రాంచందర్(రత్నం) కుమార్తె వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది.మొయినాబాద్ మండలంలోని హిమాయత్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద గల జే.పీ.ఎల్ కన్వెన్షన్ లో శుక్రవారం వివాహం జరుగగా..ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,పద్మ శ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్,కే.ఎస్.రత్నం తదితర ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

## భీమ్ భరత్ ఇంటికి మందకృష్ణ మాదిగ



**చేవెళ్ల(క్రైమ్ మిర్రర్):**చేవెళ్ల కంటెస్టెడ్ ఎమ్మెల్యే,నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ను...ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను శుక్రవారం కలిశారు.ఆజీజ్ నగర్లోని భీమ్ భరత్ నివాసంలో మందకృష్ణ మాదిగ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఈ సందర్బంగా మందకృష్ణ మాదిగకి భీమ్ భరత్ సాధర స్వాగతం పలికారు.అనంతరం ఇద్దరూ పలు అంశాలపై చర్చించారు.

## ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు

**సమిష్టి కృషితోనే వీటిని అరికట్టగలం**

**సిసి కెమెరాలు తప్పనిసరి చేసుకోవాలి.. హోంమంత్రి అనిత**

విజయవాడ: సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నారులపై అత్యాచారాలు దురదృష్టకరమని అన్నారు. విజయవాడలో డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మంత్రి పాల్గని ప్రసంగించారు. న్యాయవాదులందరినీ ఒకచోట చేర్చి సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. న్యాయవ్యవస్థలో మహిళలు ఎక్కువగా ఉండటం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని అన్నారు. దొంగలు చాలా తెలివి మీరిపోయారని చెప్పారు. ప్రతి వ్యక్తి తనకు తాను నిఘా పెట్టుకుని బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు చాలా అవసరమన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, న్యాయవ్యవస్థ సమన్వయంతో చాలా కేసులు ఛేదించ వచ్చున్నారు. బాధితులకు అండగా నిలిచేందుకు మనమంతా ఏకమవుదాం అని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుదాం అని హోం మంత్రి అనిత పిలుపునిచ్చారు. డిజిటల్ ఎవిడెన్స్‌పై సమన్వయం చేసుకుని పని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు శాఖ, న్యాయ శాఖ మధ్య సమన్వయం ఉండాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఒక గౌరవమైన వృత్తిలో న్యాయ వ్యవస్థ ఉందని.. పోలీసులు, లాయర్లను చూసి ఇప్పుడు గర్వపడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు మరింత ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం దొంగలు.. మన కన్నా షార్ప్ గా ఉన్నారు. డిజిటల్ ఎవిడెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది. సైబర్ నేరాలు బాగా పెరుగుతున్నాయి. లాయర్లు, డాక్టర్లు, పోలీసులు కూడా సైబర్ క్రైంలో చిక్కుకున్నారు. ఈజీ మని కోసం జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. డిజిటల్ క్రైం, డిజిటల్ ఎవిడెన్స్‌పై అవగాహన ఉండాలని చెప్పుకొచ్చారు. నిందితులకు శిక్ష పడే విషయంలో కాలయాపన జరుగుతోందన్నారు.



## చౌటుప్పల్లో కవితకు ఘన స్వాగతం

**చౌటుప్పల్ ఫిబ్రవరి 15, క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి):** చౌటుప్పల్ మీదుగా ఖమ్మం వెళ్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం విలేజ్ ఆహారం హెూటల్ వద్ద మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఢిల్లీ మాధవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.